



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 89 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం సోమవారం 9 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 89 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM MON 9 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

### దేవరపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్ ఘటనపై

# సీఎం సీరియస్..

# కఠిన చర్యలకు ఆదేశం

- గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్... విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబు
- దేవరపల్లి గిరిజన ఆశ్రమ హాస్టల్‌లో ఫుడ్ పాయిజనింగ్
- 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి
- ఘటనపై విచారణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని సీఎం హెచ్చరిక
- విద్యార్థులందరి ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడి




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం జిల్లాలో గల ఓ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘ టన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో 92 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో ముఖ్య మంత్రి చంద్రబాబు విచారణకు ఆదేశించారు. బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం లోగా దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికా రులను ఆదేశించారు. వివరాల్లోకి వెళ్తే.. పోలవరం జిల్లా రంపచోడవరం మండలం దేవరపల్లిలోని ఆశ్ర మ బాలుర వసతి గృహంలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ముఖ్యమంత్రి కార్యాల య (సీఎంవో) అధికారులతో చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. శనివారం ఉదయం అల్పాహారం తిన్న తర్వాత 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి, జ్వరం, విరేచనాలు వంటి లక్షణాలు

- మిగతా 2లో




### మన సైన్యం దెబ్బతీసిన

## ఎయిర్ బేస్ లో పాక్ మరమ్మతులు

- ఆపరేషన్ సిందూర్ లో పాక్షికంగా దెబ్బతిన భోలారీ ఎయిర్ బేస్
- మరమ్మతుల్లో భాగంగా హ్యాంగర్‌ను తొలగిస్తున్న దృశ్యాలు వైరల్
- ఐఏఎఫ్ దాడుల్లో తమకు ఎలాంటి నష్టం వాటిల్లలేదన్న పాక్

- మిగతా 2లో



## చెన్నైలో వైఎస్ జగన్ సందడి..

**ఒకే వేదికపై రాజకీయ, సినీ దిగ్గజాల భేటీ**

- జగన్ ను ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్న సూర్య, కార్తీ...
- చెన్నైలో తన బంధువు వివాహానికి హాజరైన జగన్
- అదే వేడుకకు విచ్చేసిన సూర్య, కార్తీ
- జగన్ ను మర్యాదపూర్వకంగా పలకరించిన కోలీవుడ్ బ్రదర్స్

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెన్నై పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. జగన్ సోదరుడు వైఎస్ సునీల్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకకు హాజరైన ఆయన, అక్కడ తమిళనాడు రాజకీయ, సినీ ప్రముఖులతో ఆత్మీయంగా గడిపారు. ఈ వేడుకలో తమిళగ వెట్రి కళగం అధినేత, నటుడు దళపతి విజయ్‌తో జగన్ ముచ్చటించిన దృశ్యాలు ఇప్పుడు సోషల్

- మిగతా 2లో



## మంచు విష్ణుకు నోటీసులు

- విద్యార్థుల కిడ్నాప్ కేసులో నటుడు మంచు విష్ణుకు పోలీసుల నోటీసులు
- ఈ కేసులో ఏ2గా విష్ణు, ఏ3గా మోహన్ బాబుపై కేసు నమోదు
- విచారణకు హాజరు కావాలని చంద్రగిరి పోలీసులు ఆదేశం
- యూనివర్సిటీ పీఆర్వో సహా పలువురిని ఇప్పటికే అరెస్ట్ చేసిన పోలీసులు
- విష్ణు, మోహన్ బాబులను అరెస్ట్ చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్

- మిగతా 2లో

## 1.25 కోట్ల మంది హిందువులు పోరాడాలని నిర్ణయించుకుంటే...!

- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు
- బంగ్లా హిందువుల పోరాటానికి ప్రపంచ హిందువుల మద్దతు ఉంటుందన్న భగవత్
- ముంబైలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వ్యాఖ్యలు
- బంగ్లాలో మైనారిటీలపై పెరిగిన హింసపై ఆందోళన
- భారత్‌ను ఎవరూ బలహీనపరచలేరని స్పష్టీకరణ
- జనాభా మార్పులపై గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శ




- మిగతా 2లో

## పొలాల్లో కూలిపోయిన విమానం... ముందే దూకేసిన కెప్టెన్, ట్రైనీ పైలట్!

- కర్ణాటకలోని విజయపుర జిల్లాలో కూలిన శిక్షణా విమానం
- ఇంజిన్‌లో సాంకేతిక లోపమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక అంచనా
- ప్రమాదంలో కెప్టెన్, ట్రైనీ పైలట్‌కు గాయాలు
- కలబురగి నుంచి బెలగావి వెళుతుండగా ఘటన

కర్ణాటకలో ఆదివారం ఓ ప్రైవేట్ శిక్షణా విమానం కుప్పకూలింది. విజయపుర జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో విమానం పొలాల్లో క్రాష్

- మిగతా 2లో





### విమర్శలు ఎదురైనప్పుడల్లా

## లడ్డూ అంశాన్ని వాడుకుంటున్నారు

- సిట్ నివేదికలో ఎలాంటి ఆధారాలు లేవని తేలినా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న కన్నబాబు
- రాజకీయాల కోసం తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్నారని ఆగ్రహం
- తమ హయాంలోనే 3,000 ఆలయాలు నిర్మించామని వెల్లడి
- తప్పుడు ఆరోపణలపై ప్రశ్నిస్తే దాడులు, అక్రమ కేసులు పెడుతున్నారని వ్యాఖ్యలు


- మిగతా 2లో

## సిద్ధిపేట జిల్లాలో పెద్దపులి కలకలం... వరుసగా పశువులపై దాడులు!

- సిద్దిపేట జిల్లాలో పశువులపై పులి దాడులు
- తాజాగా ఐదు దూడలను చంపివేయడంతో భయాందోళనలు
- పులిని పట్టుకునేందుకు అటవీ శాఖ ముమ్మర యత్నాలు
- పొలాలకు ఒంటరిగా వెళ్లొద్దని ప్రజలకు హెచ్చరిక
- ఈ పులి మహారాష్ట్ర నుంచి వచ్చినట్లు అధికారుల అనుమానం

తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలో ఓ పెద్దపులి సృష్టిస్తున్న భయాందోళనలు కొనసాగుతున్నాయి. వరుసగా పశువులపై దాడి చేస్తూ వాటిని చంపుతుం డటంతో స్థానిక గ్రామాల్లో తీవ్ర కలకలం రేగింది. ఈ పులిని పట్టుకునేందుకు అటవీ శాఖ అధికారులు తమ ఆపరేషన్‌ను ముమ్మరం చేశారు

- మిగతా 2లో



## లడ్డు వివాదంపై ప్రతి హిందూ భక్తుడు ధైర్యంగా మాట్లాడాలి



- లడ్డూపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదన్న మంత్రి నాదెండ్ల
- అయోధ్య లడ్డూలకు ప్రత్యేక నెయ్యి వాడటమే కల్తీకి నిదర్శనం
- మఠాధిపతులు, ధార్మిక పెద్దలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలి

తిరుమల లడ్డు నెయ్యి కల్తీ వివాదంపై ప్రతి హిందూ భక్తుడు ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

- మిగతా 2లో

## “నామ్ నరేందర్... కామ్ సరెండర్“

**ప్రధాని మోదీపై షర్మిల విమర్శనాస్త్రాలు**

- అమెరికాతో ప్రధాని మోదీ ఒప్పందంపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు
- ఇది గ్రేట్ డీల్ కాదు, దేశానికి బ్లాక్ డీల్ అని వ్యాఖ్య
- అమెరికా బ్లాక్ మెయిల్‌కు తలొగ్గి దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపణ
- సున్నా సుంకాలతో స్వదేశీ పరిశ్రమలకు, రైతులకు తీవ్ర నష్టమని ఆందోళన
- ఒప్పందం పూర్తి వివరాలను వెంటనే బయటపెట్టాలని డిమాండ్



- మిగతా 2లో

## కులం అనేది పుట్టుకతో వచ్చే విషయం, ఎంపిక చేసుకునేది కాదు

- కులాలను కలపడమే జనసేన సిద్ధాంతమని నాగబాబు స్పష్టీకరణ
- అనకాపల్లి, వైజాగ్ సౌత్ సీట్ల కేటాయింపే ఇందుకు నిదర్శనమన్న ఎమ్మెల్సీ
- కాపులకు వైసీపీ చేసిన అన్యాయంపై ఆ పార్టీ నేతలు ఎందుకు మాట్లాడరని ప్రశ్న
- అంబటిని ఐకాన్‌గా చూపడం వల్లే వైసీపీ నష్టపోయిందని విమర్శ
- పాత చింతకాయ పచ్చడి రాజకీయాలు చేస్తే 11 సీట్లు కూడా రావని హెచ్చరిక

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# క్యాన్సర్‌ను ఓడిద్దాం

మనదేశంలో క్యాన్సర్ పెద్ద సమస్యగా మారింది. ఏటా 15 లక్షలకు పైగా కొత్త కేసులు నమోదవుతున్నాయి. రోజురోజుకీ జనాభా, వృద్ధుల సంఖ్య, పట్టణీకరణ, జీవనశైలి మార్పులు పెరుగుతున్న తరుణంలో ఇవి మరింత భారంగా పరిణమించటం ఖాయంగా కనిపిస్తోంది. క్యాన్సర్ మరణాలూ ఎక్కువయ్యే ప్రమాదముంది. మరి దీన్ని ఓడించే మార్గమే లేదా? క్యాన్సర్‌పై అవగాహన పెంచుకుంటే ఇది సాధ్యమే. నివారణ మార్గాలతో రాకుండా చూసుకోవచ్చు. హెచ్చరిక సంకేతాలతో ముందే గుర్తించొచ్చు. ఇప్పుడు అత్యాధునిక చికిత్సలూ భరోసా కల్పిస్తున్నాయి. క్యాన్సర్‌ను ఎదుర్కోవటానికి మానసికంగా దృఢంగా ఉండటమూ ముఖ్యమే. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా వీటన్నింటిపై సమగ్ర కథనం మీకోసం. అధునాతన చికిత్సల పుణ్యమాని ఇప్పుడు ఎంతోమంది క్యాన్సర్ నుంచి బయటపడుతున్న మాట నిజమే అయినా దీన్ని నివారించుకోవటంలోనే ఉంది అసలు విజ్ఞత. క్యాన్సర్లను తగ్గించుకోవటానికి సమర్థమైన, చవకైన, సుస్థిరమైన వ్యూహం ఇదేనన్నా అతిశయోక్తి కాదు. అందువల్ల జబ్బు వచ్చాక చికిత్స తీసుకోవటం కన్నా నివారించుకోవటం మీద దృష్టి సారించేలా చూడటం ప్రధానం. ప్రజలతో పాటు ప్రభుత్వాలు, సంస్థలూ కలిసి కట్టుగా పనిచేస్తేనే ఇది సాధ్యమవుతుంది.

**నివారణే ప్రధానం**

ఆశ్చర్యంగా అనిపించినా సుమారు 40-50% క్యాన్సర్లు నివారించుకోదగ్గవే. జీవనశైలిని మార్చుకోవటం, టీకాలు తీసుకోవటం, తొలిదశలో గుర్తించటం, పర్యావరణ పరిరక్షణ ఇందులో కీలక పాత్ర పోషిస్తాయి. మనదేశంలో చాలామందిలో ముదిరిన తర్వాతే క్యాన్సర్ బయటపడుతుండటం, మారుమూల ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు అంతగా అందుబాటులో లేకపోవటం వంటి పరిస్థితుల నేపథ్యంలో నివారణ చర్యలతో ఎంతోమంది ప్రాణాలను కాపాడుకోవచ్చు. క్యాన్సర్‌తో బాధపడకుండా చూసుకోవచ్చు. వైద్య ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చు. కాబట్టి నివారించుకోదగిన ప్రధానమైన క్యాన్సర్ ముప్పు కారకాల గురించి తెలుసుకొని ఉండటం మంచిది.

**పొగాకు వాడకం - ముఖ్యమైన కారణం**

పొగాకు ఏ రూపంలోనైనా హానికరమే. సిగరెట్లు, చుట్టలు, బీడీలు కాల్చినా.. గుట్కా, జర్దా, ఖైనీ నమిలినా క్యాన్సర్ ముప్పు కొని తెచ్చుకున్నట్టే. మనదేశంలో మూడింట ఒకవంతు క్యాన్సర్లకు పొగాకే కారణం. నోరు, గొంతు, నాలుక, ఊపిరితిత్తులు, అన్నవాహిక, మూత్రాశయ క్యాన్సర్లకూ పొగాకు వాడకానికీ బలమైన సంబంధం ఉంది.

పొగ తాగొద్దు, పొగాకు నమలొద్దు. అలవాటుంటే వెంటనే మానెయ్యాలి.

పొగాకు వాడకాన్ని నిషేధించే చట్టాలను కచ్చితంగా అమలు చేయాలి.

బడులు, సమాజంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

పొగ మానెయ్యటానికి కౌన్సెలింగ్, తోడ్పాటు ఇవ్వాలి.

**ఆరోగ్యకర ఆహారం, వ్యాయామం కీలకం**

క్యాన్సర్ నివారణకు తోడ్పడే జీవనశైలి మార్పుల్లో అతి ముఖ్యమైనవి ఇవే. మాంసం, చక్కెర, ఉప్పు ఎక్కువగా తినటం.. పండ్లు, కూరగాయలు తక్కువగా తినటం వల్ల పెద్ద పేగు, రొమ్ము, జీర్ణాశయ క్యాన్సర్లు తలెత్తే అవకాశముంది. వ్యాయామం, శారీరక శ్రమ తగ్గినా క్యాన్సర్ల ముప్పు పెరుగుతుంది.

పండ్లు, కూరగాయలు, నిండు గింజ ధాన్యాలు, పప్పులతో కూడిన సమతులాహారం తీసుకోవాలి.

పండ్లు, కూరగాయల్లో క్యాన్సర్ నిరోధకాలు ఎక్కువగా ఉంటాయి. మాంసాహారులు మాంసం తగ్గించుకోవాలి.

బాగా శుద్ధిచేసి తయారుచేసిన ఆహార పదార్థాలు, తీపి పానీయాలు, కొవ్వు పదార్థాలు పరిమితం చేసుకోవాలి.

వీలైనంత వరకూ ఉడికించిన పదార్థాలు తినాలి. వేపుళ్లు తగ్గించుకోవాలి.

రోజూ కనీసం అరగంట వ్యాయామం చేయాలి.

శరీర బరువు అదుపులో ఉంచుకోవాలి.

**మద్యం - పెద్ద శత్రువు**

**మద్యం క్యాన్సర్ కారకం. ఇది కాలేయం, రొమ్ము, నోరు, గొంతు, అన్నవాహిక క్యాన్సర్లకు దారితీస్తుంది.**

మద్యం జోలికి వెళ్లొద్దు. అలవాటుంటే పరిమితం చేసుకోవాలి.

మద్యంతో ముంచుకొచ్చే ముప్పుల మీద ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి.

**టీకాలు - ఒక అభయం**

మనదేశంలో కొన్నిరకాల ఇన్‌ఫెక్షన్లు క్యాన్సర్లు తలెత్తటంలో పెద్ద పాత్ర పోషిస్తున్నాయి. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ)తో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్.. హెపటైటిస్ బి, సితో కాలేయ క్యాన్సర్.. హెలికోబ్యాక్టర్ పైలోరీతో జీర్ణాశయ క్యాన్సర్లు వస్తున్నాయి. అదృష్టం కొద్దీ హెచ్‌పీవీ, హెపటైటిస్ బి నివారణకు టీకాలు అందుబాటులో ఉన్నాయి.

యుక్తవయసు అమ్మాయిలందరికీ హెచ్‌పీవీ టీకా ఇప్పించాలి. వీలైతే అబ్బాయిలకూ ఇప్పించటం మంచిది.

సార్వత్రిక హెపటైటిస్ బి టీకా కార్యక్రమాన్ని అమలు చేయాలి.

సూదులు ఇవ్వటం, తీసుకోవటం, రక్త పరీక్షల విషయంలో సురక్షిత విధానాలు పాటించాలి.

దీర్ఘకాల ఇన్‌ఫెక్షన్లకు ముందుగానే చికిత్స తీసుకోవాలి.

**పర్యావరణ, వృత్తిపర అంశాలు**

గాలి కాలుష్యం, పురుగు మందుల ప్రభావం, పారిశ్రామిక రసాయనాలు, పనిచేసే చోట సురక్షితంగా లేకపోవటం వంటివీ క్యాన్సర్ ముప్పు పెరిగేలా చేస్తాయి. ముఖ్యంగా ఊపిరితిత్తి, చర్మ క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఎక్కువ.

కాలుష్యాన్ని కట్టడి చేయటానికి కఠినమైన చర్యలు తీసుకోవాలి.

పరిశ్రమలు, ఆఫీసుల్లో భద్రత నియమాలు పాటించాలి.

అవసరమైన చోట మాస్కుల వంటివి ధరించే ఏర్పాట్లు చేయాలి.

పర్యావరణ ప్రమాదాల మీద ప్రజలకు అవగాహన కల్పించాలి.

**ముందస్తు పరీక్షలు, తొలిదశలో గుర్తించటం**

క్యాన్సర్ నివారణ చర్యలు ముప్పును తగ్గిస్తే.. తొలిదశలో గుర్తించటం ప్రాణాలను కాపాడుతుంది. ఎందుకంటే తొలిదశలోనే పట్టుకొని, తగు చికిత్స చేస్తే ఎన్నో క్యాన్సర్లను నయం చేయొచ్చు. ఇందుకు ముందస్తు పరీక్షలు (స్క్రీనింగ్) బాగా ఉపయోగపడతాయి.

వీఐఏ (విజువల్ ఇన్‌స్పెక్షన్ విత్ అసిటిక్ యాసిడ్), పాప్ స్మియర్, హెచ్‌పీవీ పరీక్షలు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ముందే గుర్తించటానికి తోడ్పడతాయి.

రొమ్ముల స్వీయపరీక్ష, డాక్టర్‌తో పరీక్షించుకోవటం, మామోగ్రామ్ ద్వారా రొమ్ముక్యాన్సర్‌ను పట్టుకోవచ్చు.

తరచూ నోటిని పరీక్షించుకోవటం ద్వారా ముఖ్యంగా పొగాకు అలవాటు గలవారిలో నోటి క్యాన్సర్ ఆనవాళ్లను గుర్తించొచ్చు.

పెద్దపేగు క్యాన్సర్ ముప్పు ఎక్కువగా గలవారికి కొలనోస్కోపీ పరీక్షతో ముందే కనుక్కోవచ్చు.

# లడ్డు వివాదంపై ప్రతి హిందూ భక్తుడు ధైర్యంగా మాట్లాడాలి

- మొదటి పేజి తరువాయి

భక్తుల మనోభావాలను గౌరవించడమే నిజమైన ధర్మరక్షణ అని, ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీకో సంబంధించిన అంశం కాదని, కోట్లాది మంది విశ్వాసాలతో ముడిపడిన అత్యంత సున్నితమైన విషయమని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం గుంటూరు జిల్లా తెనాలిలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ వ్యవహారాన్ని రాజకీయ కక్షసాధింపుగా మార్చేందుకు వైసీపీ చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. తిరుమల లడ్డులో కల్తీ జరిగిందన్న అంశంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరిగిన విచారణలో, సీబీఐ సమర్పించిన నివేదిక వాస్తవాలను వెలుగులోకి తెచ్చిందని మంత్రి గుర్తుచేశారు. “60 లక్షల లీటర్ల నెయ్యిలో ఒక్క చుక్క కూడా అసలైన నెయ్యి లేదని నివేదిక స్పష్టం చేసిన తర్వాత కూడా వైసీపీ నాయకులు ఎదురుదాడి చేయడం దుర్మార్గం. వారికి ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు లేదు“ అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. “అయోధ్యకు పంపిన లడ్డూల కోసం ‘ప్రత్యేక నెయ్యి’ వాడామని వైసీపీ నేతలు చెప్పడమే, తిరుమలలో వాడే నెయ్యి నాణ్యమైనది కాదని వారికి ముందే తెలుసనడానికి నిదర్శనం“ అని మనోహర్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్, పలమనేరు నుంచి ప్రత్యేకంగా నెయ్యి తెప్పించి అయోధ్యకు లడ్డూలు పంపామని చెప్పడం ద్వారా, ఐదేళ్లుగా మిగిలిన లడ్డూల తయారీలో ప్రజలను ఎలా మోసం చేశారో వారే అంగీకరించినట్టయిందని ఆయన విమర్శించారు. ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై వ్యక్తిగత దాడులుగా మలచాలని చూస్తున్నారని, సమాజం ఈ కుట్రను గమనించాలని కోరారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచన ఎల్లప్పుడూ హిందూ ధర్మాన్ని కాపాడటమే తప్ప, ఇతర మతాలను కించపరచడం కాదని ఆయన స్పష్టం చేశారు. తప్పు జరిగిందని అంగీకరించి క్షమాపణ చెప్పాల్సింది పోయి, ప్రెస్ మీట్లు పెట్టి ఎదురుదాడి చేయడం వారి పైశాచిక ఆనందానికి నిదర్శనమని అన్నారు. ఈ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా పరిగణించి, మఠాధిపతులు, పీఠాధిపతులు, ధార్మిక పెద్దలతో ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి వాస్తవాలను వెలికి తీయాల్సిన అవసరం ఉందని మంత్రి మనోహర్ అభిప్రాయపడ్డారు.

# దేవరపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్ ఘటనపై సీఎం సీరియస్..

- మొదటి పేజి తరువాయి

కనిపించాయని అధికారులు సీఎంకు వివరించారు. వెంటనే వారిని మారేడుమిల్లి, రంపచోడవరంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులందరి ఆరోగ్యం నిలకడగా ఉందని వారు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే హాస్టల్‌ను తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను అంచనా వేశామని అధికారులు తెలిపారు. హాస్టల్‌లో ఉన్న మిగతా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, లక్షణాలు ఉన్నవారికి చికిత్స అందించారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు, ఆహారం, నీటి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం పంపినట్లు వివరించారు. ఈ ఘటనపై విచారణకు ఒక జాయింట్ ఇన్స్‌పెక్షన్ కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని

సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఘటనపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. బాధ్యులపై శాఖాపరమైన చర్యలతో పాటు, అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

# మన సైన్యం దెబ్బతీసిన ఎయిర్ బేస్ లో పాక్ మరమ్మతులు

భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ లో తమకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని, తామే భారత విమానాలు కూల్చేశామని పాకిస్థాన్ ప్రగల్భాలు పలుకుతున్న సంగతి తెలిసిందే. వాస్తవాలను కప్పిపెట్టి ఆ దేశం చేస్తున్న ప్రకటనల్లోని డొల్లతనం మరోసారి బయటపడింది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్) యుద్ధవిమానాలు జరిపిన దాడిల్లో పాక్ లోని పలు ఎయిర్ బేస్ లు దెబ్బతిన్నాయి. ఇదే విషయాన్ని భారత్ ప్రపంచానికి వెల్లడించింది. పాక్ డ్రోన్ దాడులకు జవాబుగా మన వాయుసేన మే 10 న భొలారీ బేస్‌ను టార్గెట్ చేసి దాడులు జరిపింది. ఈ దాడిలో ఉపయోగించిన ఆయుధాల వివరాలను వెల్లడించనప్పటికీ.. ఎయిర్ బేస్ ను పాక్షికంగా దెబ్బతీశామని ప్రకటించింది. పాక్ మాత్రం ఈ వాదనను కొట్టిపారేసింది. అయితే, తాజాగా వెలుగుచూసిన ఉపగ్రహ చిత్రాల్లో భొలారి లోని పాక్ వాయుసేన స్థావరం దెబ్బతిన్న విషయం స్పష్టంగా కనిపిస్తోంది. అంతేకాదు.. అందులోని దెబ్బతిన్న ఓ హ్యాంగర్ కు మరమ్మతులు చేయడం తెలుస్తోంది. ఈ ఏడాది జనవరి 28న వాంటోర్ సంస్థకు చెందిన ఉపగ్రహాలు ఇక్కడ చిత్రాలను తీశాయి. ఆ సమయంలో ఎయిర్ బేస్‌లో దెబ్బతిన్న హ్యాంగర్‌కు పాక్ దళాలు మరమ్మతులు చేస్తున్నట్లు తేలింది.

# మంచు విష్ణుకు నోటీసులు

విద్యార్థి నాయకుల అపహరణ కేసులో ప్రముఖ నటుడు, ‘మా‘ అధ్యక్షుడు మంచు విష్ణుకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. కిడ్నాప్ ఆరోపణలకు సంబంధించి విచారణకు హాజరు కావాలని ఆదివారం చంద్రగిరి పోలీసులు ఆదేశించారు. ఈ కేసులో మంచు విష్ణును ఏ2 (రెండో నిందితుడు)గా చేర్చినట్లు పోలీసులు తెలిపారు. మోహన్ బాబు యూనివర్సిటీలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ, ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్‌కు వెళ్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు షేక్ అలీ అక్బర్, వినోద్ కుమార్‌లను గత వారం కొందరు దుండగులు అడ్డుకున్నారు. వారిపై దాడి చేసి, బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి అపహరించినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై తిరుచానూరు, చంద్రగిరి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో యూనివర్సిటీ పీఆర్వో సతీశ్‌ను ఏ1గా, మంచు విష్ణును ఏ2గా, ఆయన తండ్రి మోహన్ బాబును ఏ3గా చేర్చారు. సతీశ్‌తో పాటు మరికొందరు బౌన్సర్లను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. తాజాగా మంచు విష్ణుకు రెండు నోటీసులు అందాయి. విద్యార్థులపై పెట్టిన ఫిర్యాదుకు ఆధారాలు ఇవ్వాలని ఒక నోటీసులో, కిడ్నాప్ కేసు విచారణకు రావాలని మరో నోటీసులో పోలీసులు పేర్కొన్నారు. మరోవైపు, ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ మోహన్ బాబు ఆంధ్రప్రదేశ్

హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన విద్యార్థి సంఘాలు, వామపక్షాలు... విష్ణు, మోహన్ బాబులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేసి, అక్రమంగా వసూలు చేసిన రూ.26 కోట్ల ఫీజులను తిరిగి చెల్లించాలని కోరుతున్నాయి. ఈ కేసులో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# విమర్శలు ఎదురైనప్పుడల్లా లడ్డూ అంశాన్ని వాడుకుంటున్నారు

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే తిరుపతి లడ్డూ వివాదాన్ని తెరపైకి తెస్తున్నారని వైసీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు తీవ్రంగా ఆరోపించారు. ఆదివారం కాకినాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా కీలక హామీలను నెరవేర్చలేక, విమర్శలు ఎదురైనప్పుడల్లా లడ్డూ అంశాన్ని వాడుకుంటున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు తిరుమల పవిత్రతను దెబ్బతీస్తూ, హిందువుల మనోభావాలను గాయపరుస్తున్నారని కన్నబాబు ఆరోపించారు. లడ్డూలో జంతు కొవ్వు కలిపారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలోని సిట్ బృందం విచారణ జరిపి, ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసినా అధికార కూటమి తప్పుడు ప్రచారం ఆపడం లేదని మండిపడ్డారు. వివాదానికి కారణమైన నెయ్యి నమూనాలను తమ కూటమి అధికారంలోకి వచ్చాకే సేకరించారని, అసలు బోలే బాబా డెయిరీకి అనుమతులు ఇచ్చిందే చంద్రబాబు గత ప్రభుత్వమని గుర్తుచేశారు. సిట్ నివేదికతో అబద్ధాలు బయటపడటంతో, ఇప్పుడు లడ్డూ తయారీలో ‘టాయిలెట్ క్లీనింగ్ కెమికల్స్’ వాడారంటూ చంద్రబాబు కొత్త ఆరోపణలు చేస్తున్నారని కన్నబాబు అన్నారు. జగన్‌ను రాజకీయంగా లక్ష్యంగా చేసుకోవడానికే ఈ దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో దాదాపు 3,000 ఆలయాలను నిర్మించామని, తిరుమల ఏడు కొండలను కాపాడామని తెలిపారు. తప్పుడు ఆరోపణలపై క్షమాపణ చెప్పాలని కోరిన తమ పార్టీ నేతలపై దాడులు చేస్తూ, అక్రమ కేసులు బనాయిస్తున్నారని కన్నబాబు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పోలీసుల సాయంతో ‘జంగిల్ రాజ్’ నడుస్తోందని ఆయన విమర్శించారు.

# కులం అనేది పుట్టుకతో వచ్చే విషయం, ఎంపిక చేసుకునేది కాదు

జనసేన పార్టీ ఎమ్మెల్సీ నాగబాబు, వైసీపీ నేతలపై, ముఖ్యంగా ఆ పార్టీలోని కాపు నాయకులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కులాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూసే వైసీపీ నేతలకు కాలం చెల్లిందని, ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో ఇప్పుడున్న 11 సీట్లు కూడా దక్కవని ఆయన హెచ్చరించారు. జనసేన సిద్ధాంతాలను వివరిస్తూనే, వైసీపీ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని ఎండగడుతూ ఆయన పలు సూటి ప్రశ్నలు సంధించారు.

ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, “మన దేశంలో కులం అనేది ఒక సామాజిక వాస్తవికత. ఎవరు ఏ కులంలో పుడతారో, దాన్ని ఎప్పటికీ మార్చుకోలేం. కుల రహిత సమాజం అనేది ఒక ఉన్నతమైన ఆశయమే అయినా, రాజకీయాల్లో వాస్తవ పరిస్థితులను అంగీకరించాలి. అందుకే పవన్ కల్యాణ్ గారు ‘కులాలను కలిపే ఆలోచనా విధానాన్ని‘ జనసేన మూల సిద్ధాంతాల్లో ఒకటిగా చేర్చారు. సమాజంలో అధిక సంఖ్యలో ఉన్న కులాలు, అల్పసంఖ్యాక కులాలను ప్రోత్సహించి పెద్దన్న పాత్ర పోషించాలి,“ అని అన్నారు. ఇందుకు ఉదాహరణగా, 40 శాతం కాపు జనాభా ఉన్న అనకాపల్లి స్థానాన్ని బీసీ వర్గానికి చెందిన కొనతాల రామకృష్ణకు కేటాయించామని, అక్కడ కాపులు, గౌరలు కలిసి పనిచేసి ఆ సీటును గెలిపించుకున్నారని గుర్తుచేశారు. అలాగే, విశాఖ సౌత్‌లో బీసీ యాదవ వర్గానికి చెందిన వంశీకృష్ణ యాదవ్‌కు టికెట్ ఇవ్వగా, రాష్ట్రంలోనే అత్యధిక ఓట్ల శాతంతో గెలిచారని, ఇది తమ సిద్ధాంత నిబద్ధతకు నిదర్శనమని నాగబాబు స్పష్టం చేశారు. వైసీపీ నేతలపై విమర్శలు గుప్పిస్తూ, “నిజం మాట్లాడితే తల వెయ్యి ముక్కలయ్యే శాపం వైసీపీ నేతలకు ఉంది. వారు నోరు విప్పితే అబద్ధాలు, బూతులు తప్ప మరేమీ రావు. తాగుబోతులు, తిరుగుబోతులు అంటూ కాపు కులాన్ని కించపరిచే అంబటి రాంబాబు వంటి వారిని, వంగవీటి రంగా గారి ఫొటో పక్కన పెట్టి కాపు కుల ఐకాన్‌గా చూపాలని చూశారు. మీ ఈ ఆలోచనే మిమ్మల్ని ముంచింది“ అని దుయ్యబట్టారు. ఈ క్రమంలో వైసీపీ కాపు నేతలను ఉద్దేశించి నాగబాబు పలు ప్రశ్నలు లేవనెత్తారు. “గ్రేటర్ రాయలసీమలోని 6 జిల్లాల్లో 20 శాతం బలిజ, కాపులు ఉన్నా ఒక్క ఎంపీ సీటు, 74 అసెంబ్లీ సీట్లలో పర్చూరు తప్ప ఒక్క సీటూ ఎందుకు ఇవ్వలేదు? దీనిపై అంబటి, పేర్ని నాని వంటి వారు జగన్‌ను ఎప్పుడైనా ప్రశ్నించారా? తరతరాలుగా బలిజలు గెలుస్తున్న రాజంపేట ఎంపీ సీటును మిథున్ రెడ్డికి కట్టబెట్టినప్పుడు మీరెక్కడ ఉన్నారు?“ అని నిలదీశారు.

వంగవీటి రంగా గారిపై వైసీపీది కపట ప్రేమ అని, ఆయన కుమారుడు రాధాను పార్టీ నుంచి పంపించి, రంగా గారిని దూషించిన గౌతం రెడ్డికి పదవి కట్టబెట్టారని ఆరోపించారు. ‘కాపు నేస్తం‘ పథకానికి వైఎస్సార్ పేరు పెట్టినప్పుడు, కాపు కులంలో పుట్టిన మహానుభావుల పేర్లు పెట్టాలని మీ నాయకుడిని ఎప్పుడైనా అడిగారా? అని ప్రశ్నించారు. “ఇది జెన్‌జి తరం. మీరు ఇంకా రాజనాల కాలం నాటి కుల రాజకీయాలు చేస్తే, ఈ 11 సీట్లు కూడా మిగలవు. ఆలోచించుకోండి“ అని నాగబాబు హితవు పలికారు.

# సిద్ధిపేట జిల్లాలో పెద్దపులి కలకలం... వరుసగా పశువులపై దాడులు!

- మొదటి పేజి తరువాయి

.తాజాగా కొహెడ మండలం ఆరెపల్లి గ్రామంలో పులి సంచరించినట్లు కొంతమంది రైతులు చెప్పడంతో గ్రామస్థులు భయంతో వణికిపోతున్నారు. సమీపంలోని చంద్రానాయక్ తండా వద్ద మాలోత్ రమేష్ అనే రైతుకు చెందిన ఐదు దూడలను పులి చంపేసింది. స్థానికుల సమాచారంతో అటవీ, పోలీస్ శాఖ అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పులి పాదముద్రలను సేకరించారు. పులి సంచరిస్తున్న ప్రదేశాల్లో కెమెరా ట్రాప్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రజలకు కీలక సూచనలు జారీ చేశారు. రైతులు తమ పశువులను పొలాల్లో కాకుండా ఇళ్ల వద్దే సురక్షితంగా కట్టేసుకోవాలని సూచించారు. అలాగే, పొలాలకు ఒంటరిగా వెళ్లవద్దని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, పిల్లలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

ఈ పులి గతంలో జిల్లాలోని ఘనపూర్, అక్కెనపల్లి, బస్వాపురం గ్రామాల్లోనూ పశువులపై దాడి చేసి చంపేసింది. శనివారం జనగామ జిల్లాలోని కొన్ని గ్రామాల్లో పశువులను చంపిన తర్వాతే ఇది సిద్దిపేట జిల్లాలోకి ప్రవేశించి ఉంటుందని అధికారులు తెలిపారు. పొరుగున ఉన్న మహారాష్ట్ర నుంచి ఈ పులి తెలంగాణలోకి వచ్చినట్లు అనుమానిస్తున్నారు. వారం రోజుల వ్యవధిలోనే తెలుగు రాష్ట్రాల్లో ఇది రెండో ఘటన. ఫిబ్రవరి 6న ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి సమీపంలో సంచరించిన ఓ పులిని అటవీ అధికారులు విజయవంతంగా పట్టుకున్న విషయం తెలిసిందే.

# 1.25 కోట్ల మంది హిందువులు పోరాడాలని నిర్ణయించుకుంటే...!

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ బంగ్లాదేశ్‌లోని హిందువుల పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులు తమ హక్కుల కోసం పోరాడాలని నిర్ణయించుకుంటే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులందరూ వారికి అండగా నిలుస్తారని ఆయన భరోసా ఇచ్చారు. ముంబైలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ముంబైలోని వర్లీలో ఉన్న నెహ్రూ సెంటర్‌లో ‘100 ఇయర్స్ ఆఫ్ సంఘ్ జర్నీ: న్యూ హొరైజన్స్’ పేరిట రెండు రోజుల కార్యక్రమం జరిగింది. రెండో రోజైన ఆదివారం భగవత్ ప్రసంగించారు. “బంగ్లాదేశ్‌లో సుమారు 1.25 కోట్ల మంది హిందువులు ఉన్నారు. వారు అక్కడే ఉండి పోరాడాలని నిర్ణయించుకుంటే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులంతా వారికి సహాయం చేస్తారు“ అని ఆయన స్పష్టం చేశారు.

ఇటీవలి కాలంలో బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై, ముఖ్యంగా హిందువులపై దాడులు పెరిగాయని భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది జరిగిన ‘జూలై తిరుగుబాటు‘, మాజీ ప్రధాని షేక్ హసీనా పదవీచ్యుతి తర్వాత ఈ హింస మరింత పెరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎంతోమంది హిందువులు ప్రాణాలు కోల్పోయారని ఆయన గుర్తుచేశారు. ఇదే సందర్భంగా భారత్‌పై కూడా భగవత్ మాట్లాడారు. దేశంలో జనాభా మార్పులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, కానీ ప్రస్తుత ప్రభుత్వం సరైన చర్యలు తీసుకుంటోందని అన్నారు. “ఇప్పుడు భారత్‌ను ఎవరూ బలహీనపరచలేరు. దేశాన్ని విడగొట్టాలని చూసేవారే విడిపోతారు“ అని ఆయన హెచ్చరించారు. సంఘ్ ఎవరికీ వ్యతిరేకం కాదని, అధికారం కోసం పనిచేయదని, మరెవరినో నడిపించే రిమోట్ కంట్రోల్ అంతకన్నా కాదని పునరుద్ఘాటించారు. సంఘ్ నిధులు స్వయంసేవకుల నుంచే వస్తాయని, ఆర్ఎస్ఎస్ చీఫ్ పదవికి కులంతో సంబంధం లేదని భగవత్ స్పష్టం చేశారు.

## “నామ్ నరేందర్... కామ్ సరెండర్“

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది ‘గ్రేట్ డీల్‘ కాదని, భారతదేశానికి ఇదొక ‘బ్లాక్ డీల్‘ అని అభివర్ణించారు. ప్రధాని మోదీ తీరు ‘నామ్ నరేందర్.. కామ్ సరెండర్‘ (పేరు: నరేందర్... వృత్తి: లొంగిపోవడం) అన్నట్లుగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. అగ్రరాజ్యం బ్లాక్ మెయిల్‌కు తలొగ్గి, ప్రధాని మోదీ దేశ ప్రజల ప్రయోజనాలను పూర్తిగా తాకట్టు పెట్టారని, ఆయన అమెరికా చేతిలో కీలుబొమ్మగా మారారని షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఒప్పందం దేశ భవిష్యత్తుకే అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు.

అమెరికా ఉత్పత్తులపై సున్నా సుంకాలు విధించడం ద్వారా భారత మార్కెట్లను వారికి అప్పగించడం, మన స్వదేశీ పరిశ్రమలకు, రైతాంగానికి మరణశాసనం రాయడమేనని షర్మిల దుయ్యబట్టారు.

“మన దేశ ఎగుమతులపై అమెరికా 18 శాతం సుంకాలు తగ్గిస్తే, వారి దిగుమతులపై మోదీ గారు సుంకాలు సున్నా చేయడం ఏంటి? మొన్నటిదాకా మన ఉత్పత్తులపై అమెరికా వేసిన పన్నులు 5 శాతం లోపే. ఇప్పుడు దాన్ని 50 శాతానికి పెంచి, అందులో 18 శాతం కుదిస్తే మనకు ప్రయోజనం ఎలా కలుగుతుంది? దీనివల్ల భారత్‌కు దక్కే ప్రయోజనం కంటే, సున్నా సుంకాలతో అమెరికాకు 100 శాతం లాభం చేకూరుతుంది“ అని షర్మిల విమర్శించారు. ఇది భారత రైతుల మెడకు ఉరిపెట్టి, అమెరికా వ్యవసాయానికి మోదీ ఇచ్చిన గ్రేట్ డీల్ అని ఆమె మండిపడ్డారు. అధ్యక్షుడు ట్రంప్ కోసం ప్రధాని మోదీ “మేక్ ఇన్ ఇండియా“ నినాదానికి తిలోదకాలు ఇచ్చారని షర్మిల ఆరోపించారు. “రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ తీసుకుంటే మళ్లీ సుంకాలు 50 శాతం పెంచుతామని ట్రంప్ బహిరంగంగా బెదిరిస్తుంటే ఇది బ్లాక్ మెయిల్ కాదా? ఆ భయంతోనే మోదీ సాగిలపడ్డారు,“ అని ఆమె వ్యాఖ్యానించారు. వాణిజ్య ఒప్పందాలు ఇరు దేశాల మధ్య సమతూకంగా ఉండాలి కానీ, ఒక దేశానికి నష్టం, మరో దేశానికి లాభం చేసేవాటిని ఒప్పందాలు అనరని అన్నారు. 75 ఏళ్ల భారత వాణిజ్య ఒప్పందాల చరిత్రను మోదీ తుంగలో తొక్కారని, 50 కోట్ల వ్యవసాయ ఆధారిత కుటుంబాల కన్నా అమెరికా ప్రయోజనాలే ఆయనకు ముఖ్యమయ్యాయని విమర్శించారు. ఏటా 100 బిలియన్ డాలర్ల దేశ సంపదను అమెరికాకు అప్పనంగా కట్టబెట్టే కుట్రలో ఈ ఒప్పందం భాగమని ఆరోపించారు. భారత ప్రధాని విదేశం ఎదుట లొంగిపోవడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ప్రధాని మోదీ వెంటనే ఈ ‘సరెండర్ అగ్రిమెంట్‘ పూర్తి వివరాలను బయటపెట్టాలని, కేవలం రెండు మూడు వస్తువుల గురించి కాకుండా అమెరికా నుంచి దిగుమతి కాబోయే అన్ని ఉత్పత్తులు, వాటిపై విధించే పన్నుల వివరాలను జాతికి తెలియజేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## చెన్నైలో వైఎస్ జగన్ సందడి..

- మొదటి పేజి తరువాయి

మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

**రాజకీయ సమీకరణాలపై ఆసక్తికర చర్చ..**

కొత్తగా రాజకీయ పార్టీ స్థాపించి తమిళనాట సంచలనం సృష్టిస్తున్న టీవీకే అధినేత విజయ్, వైఎస్ జగన్ పక్కపక్కనే కూర్చుని మాట్లాడుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఇద్దరు అగ్ర నేతలు రాజకీయ పరిణామాల గురించి చర్చించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అభిమానులు వీరిద్దరినీ చూసి “జన నాయకుడితో జన నాయగన్“ (ప్రజల నాయకుడితో ప్రజల హీరో) అంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు.

**హాజరైన ప్రముఖులు..**

కేవలం విజయ్ మాత్రమే కాకుండా, ఈ వివాహ వేడుకలో మరికొందరు ప్రముఖులు కూడా మెరిశారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కూడా ఈ వివాహానికి విచ్చేసి, వైఎస్ జగన్‌తో కొద్దిసేపు ముచ్చటించారు. కోలీవుడ్ హీరోలు సూర్య, కార్తీ కూడా ఈ వేడుకలో పాల్గొని జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జగన్‌తో వారు చిరునవ్వుతో మాట్లాడుతున్న వీడియోలు నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. చెన్నై పర్యటనలో ఉన్న జగన్ మోహన్ రెడ్డిని చూసేందుకు వైసీపీ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ఇంజంబాక్కంలోని నివాసం వద్ద ఆయనకు ఘనస్వాగతం పలికారు. పెళ్లి వేడుకలో సినీ, రాజకీయ రంగాల ప్రముఖులు ఒకే చోట కనిపించడంతో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది.

## పొలాల్లో కూలిపోయిన విమానం... ముందే దూకేసిన కెప్టెన్, ట్రైనీ పైలట్!

- మొదటి పేజి తరువాయి

ల్యాండ్ అయింది. ఈ ప్రమాదంలో కెప్టెన్, ట్రైనీ పైలట్ గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే, రెడ్ బర్డ్ ఏవియేషన్‌కు చెందిన తేలికపాటి శిక్షణా విమానం కలబురగి నుంచి బెలగావికి బయలుదేరింది. మార్గమధ్యలో విజయపుర జిల్లా పరిధిలోని మంగళూరు సమీపంలోకి రాగానే ఇంజిన్‌లో సమస్య తలెత్తింది. దీంతో పైలట్లు విమానాన్ని పొలాల్లో అత్యవసరంగా దించే ప్రయత్నం చేయగా, అది అదుపుతప్పి కూలిపోయింది. ప్రమాద తీవ్రతకు విమానం ముందు భాగం నుజ్జునుజ్జయింది. ప్రమాద సమయంలో విమానంలో కెప్టెన్, ట్రైనీ పైలట్ ఇద్దరు మాత్రమే ఉన్నారు. సమాచారం అందుకున్న బాబలేశ్వర్ పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. స్థానికుల సహకారంతో గాయపడిన ఇద్దరినీ అంబులెన్స్‌లో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని కెప్టెన్ కునాల్ మల్హోత్రా, ట్రైనీ పైలట్ గౌతమ్ శంకర్‌గా కొన్ని నివేదికలు చెబుతున్నప్పటికీ, ఈ వివరాలను అధికారులు ఇంకా అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. ప్రాథమికంగా ఇంజిన్ వైఫల్యమే ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. కాగా, విమానం కూలిపోవడానికి ముందే కెప్టెన్, ట్రైనీ పైలట్ దూకేసినట్టు తెలుస్తోంది.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# ప్రధాన రహదారిలో వాహనాలకు అడ్డుకట్ట వేస్తున్న కదిలే స్పీడ్ బ్రేకర్లు



**వై రామవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 8:** ఏ. ఆర్. ప్రధాన రహదారిలో ప్రతిరోజు సాయంత్రం వాహనదారుల రవాణాకు కదిలే స్పీడ్ బ్రేకర్లు అడ్డుకట్ట వేస్తున్నాయని వాహనదారలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ప్రతినిత్యం మూగజీవాలు రహదారిపై ఉంటున్నాయని, వీటివల్ల ప్రమాదాలు సంభవించే పరిస్థితులు ఉన్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశువులను కట్టుకోవలసిన రైతన్నలు, రహదారులపై పశువులు తిరగకుండా నిరోధించుటకు చర్యలు తీసుకోవలసిన ఆయా పంచాయతీల సచివాలయం సిబ్బంది స్పందించిన దాఖలాలు లేవని వాహన చోధకులుఆరోపిస్తున్నారు. మండలంలో దేవరమడుగుల, చవిటి దిబ్బలు, పనసల పాలెం, వై రామవరం గ్రామాలలో పశువులు రహదారులపై ఉండకుండా నిరోధక చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పశువులను రోడ్లపై తిరగకుండా నిరోధించవలసిన ఆవశ్యకత ఎంత ఉందని వాహన చోదకులు కోరుచున్నారు.

# టిడ్కో ఇళ్లు అర్హులకు ఇవ్వాలి -నగర బిజెపి డిమాండ్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 9:** అర్హులైన పేదల కోసం 2014 లో ప్రభుత్వం రూరల్ లో నిర్మించిన టిడ్కో కో గృహాలు కూటమి ప్రభుత్వం ఇవ్వాలని
భారతీయ జనతా పార్టీ ఓ బి సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ యానాపు ఏసు లు డిమాండ్ చేశారు. పార్టీ రాజమండ్రి రూరల్ మండలం అధ్యక్షులు మట్ట నాగబాబు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు
మాట్లాడుతూ టిడ్కో గృహాలను
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అందరికీ ఇల్లు పథకం ద్వారా లక్షల ఇళ్లకు అనుమతి ఇచ్చి వేల కోట్ల నిధులు ఆంధ్రప్రదేశ్‌కు అందించిందన్నారు.
ఈ సహకారంతో స్థలం ఉన్న పేదవారి కల నెరవేరింది. స్థలం లేని పేదల కోసం చంద్రబాబు నాయుడు టిడ్కో హౌసింగ్ ఆలోచనతో త్వరితగతిన ఇళ్ల నిర్మాణం చేపట్టారన్నారు. పేదల సొంతయింటి కల నెరవేర్చే ప్రయత్నం చేశారన్నారు 20192024 మధ్యకాలంలో
గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల
పూర్తయిన టిడ్కో ఇళ్లు ప్రజలకు ఇవ్వకుండా ఏళ్ల తరబడి తాళాలు పడిపోయాయన్నారు.
కొత్త ఇళ్లు కూడా శిధిలాలుగా మారుతున్నాయన్నారు.
రూ.50 వేల నుంచి 1 లక్ష వరకు అడ్వాన్స్ కట్టిన పేద కుటుంబాలు,
ఇల్లు లేకుండానే బ్యాంక్ వాయిదాలు కడుతున్నారన్నారు. పేదల
జీవితం మొత్తం అప్పుల ఊబిలో పడిపోయిందన్నారు. భారతియ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా జనతా వారధి కార్యక్రమంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న పర్యటనలో భాగంగా కిట్కో గృహాల లబ్ధిదారుల వినతులు కచ్చితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ గృహాలు పరుశీలించగా స్లాబులు తుప్పు పట్టాయిని, వైరింగ్ దొంగిలించారని ,గోడలు పాడవుతున్నాయి, మౌలిక వసతులు లేక భవనాలు శిధిలం అవుతున్నాయి. ప్రజా ధనం, ప్రభుత్వ ధనం వృధా అవుతుందన్నారు. వెంటనే పూర్తయిన టిడ్కో ఇళ్లను ప్రజలకు అప్పగించాలని, పాడైన ఇళ్లను ప్రభుత్వ ఖర్చుతో రిపేర్ చేయాలని, వాయిదా లు కట్టిన కాలానికి పరిహారం ఇవ్వాలని , అడ్వాన్స్ కట్టిన వారందరికీ న్యాయం చేయాలనీ ,టిడ్కో ప్రాజెక్ట్‌పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి గృహాల లబ్దిదారులకు అండగా నిలుస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కుమార్ యాదవ్, మరకాని సతీష్ ప్రేమ్, మజ్జి సాయి, సిద్ధాని వెంకట్, పంచికట్ల వీర్రాజు, పోతురాజు శ్రీనివాస్, పబ్లిత్ సతీష్, నాగభూషణ్, సిరిపల్లి ప్రేమ్ కుమార్ టిట్కో గృహాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కొరవడిన మౌలిక వసతులు.. ప్రజలకు ఇక్కట్లు..



✷ శ్రీపర్రు మేజర్ పంచాయితీలో సమస్యల తిష్ట





**ఏలూరు ఫిబ్రవరి 8 పెన్‌పవర్ :** గ్రామాలు,పట్టణాలు అభివృద్ధికి సూచికగా ఉండాలంటే ప్రధానంగా కనిపించేవి కాలువలు,రహదారులు,ఇతర మౌలిక వసతులు,ఏలూరు రూరల్ మండలం శ్రీపర్రు గ్రామ పంచాయితీ బిసి కాలనీలో మాత్రం అరకొర వసతులతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.6వేలకు పైగా జనాభా కలిగిన శ్రీపర్రు గ్రామ పంచాయితీకిపన్నులు ఇతర ఆదాయ మార్గాల ద్వారా రూ.10 లక్షల రూపాయల ఆదాయం సమకూరుతుంది.పంచాయితీ పరిధిలోని ప్రజల సమస్యలు సమస్యలు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా అభివృద్ధి దిశగా అడుగులు పడడంలేదు.ఇప్పటికైనా రహదారులు ,కాలువలు నిర్మించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.ఎడేళ్లుగా అభివృద్ధి పనుల జాడలేదు..ఏడేళ్లుగా గ్రామంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులు జరుగలేదు.కాలువలు,రహదారులు,నిర్మించక పోవడంతో ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.కొన్ని వీధులలో మట్టి రహదారుల్లో ద్విచక్ర వాహనాలు సైతం రాకపోకలు సాగించేందుకు
అవస్థలు తప్పడం లేదు.గ్రామ బిసి కాలనీలో రెండేళ్ల క్రితం నిర్మాణం ప్రారంభించిన అంగన్ వాడీ భవనం నేటికి నిర్మాణ దశలోనే నిలచిపోయింది.బి.సి కాలనీలో విద్యుత్ స్దంబాలు మురికి కాలువల్లోనే ప్రమాదకరంగా ఉన్నాయి.ఓహెచ్ ఆర్ ల నిర్వహణ అస్తవ్యస్తం: ఉన్న రెండు రక్షిత తాగునీటి సరఫరా ట్యాంకులలో ఒకటి రెండు సంవత్సరాలుగా పనిచేయడం లేదు. దీంతో కాలనీ వాసులు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.మరో తాగునీ సరఫరా ట్యాంకు నిర్వహణ సిబ్బంది నిర్లక్ష్యం నీడలో ఉంది.ట్యాంకు క్లీనింగ,క్లోరినేషన్ వంటి కార్యక్రమాలు చేపట్టిన జాడ లేదు. ఈ విషయం నోటీస్ బోర్డు తెలియజేస్తుంది.ట్యాంకుల చుట్టూ అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉంది,కాలనీ వాసులు వాడుక నీటికోసం చెరువులోని నీటిని మొటార్ల ద్వారా తోడుకుని ఉపయోగిస్తున్నారు.పర్యవేక్షణాధికారులు పరిశీలించి గ్రామంలో పారిశుధ్యం,డ్రైనేజీ పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు

# ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎమ్మెల్యే బత్తుల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా..

✷ భారీగా పాల్గొన్న నిరుద్యోగ యువతి, యువకులు..
✷ ఇంటర్వ్యూలో సెలెక్ట్ 900 మందికి నియామక పత్రాలు అందించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..





**కోరుకొండ, పెన్ పవర్, ఫిబ్రవరి 8:** రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు రాజానగరం నియోజకవర్గం రాజానగరం హై స్కూల్ నందు 60 కంపెనీలతో మెగా జాబ్ మేళ ఏర్పాటు చేసారు. 3 వేల మంది జాబ్ మేళాలో పాల్గొన్నారు. 900 మంది పైగా ఇంటర్వ్యూలో సెలెక్ట్ అవ్వడం జరిగింది సెలెక్ట్ అయిన వారికి నియామక పత్రాలు అందించడం జరిగింది. రానున్న రోజుల్లో మరల తిరిగి జాబ్ మేళా నిర్వహించి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నియోజకవర్గ బత్తుల బలరామకృష్ణ తెలియజేసారు. జాబ్ మేళా నిర్వహించడానికి సహకరించిన కంపెనీల యాజమాన్యానికి, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో జనసేన,తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమయస్ఫూర్తి పాటించి హనీ ట్రాప్ నేరాలను అరికట్టాలి-ఎస్సై రమేష్



**చింతూరు పన్ పవర్ ఫిబ్రవరి 8:**ఆధునిక ప్రపంచంలో మొబైల్ ఫోన్‌లు, సోషల్ మీడియా వినియోగం పెరగడంతో పాటు ఆర్థిక నేరాలు, హనీ ట్రాప్ మోసాలు కూడా అధికమయ్యాయని చింతూరు ఎస్సై రమేష్ తెలిపారు. చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు సమయస్ఫూర్తి పాటించి ఇటువంటి నేరాల నుంచి అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. డిజిటల్ యుగంలో సోషల్ మీడియా, మొబైల్ యాప్‌లు మన జీవితంలో భాగమయ్యాయని, అయితే కొందరు మోసగాళ్లు వీటినే ఆయుధాలుగా మార్చుకుని హనీ ట్రాప్ మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఉద్యోగులు, వ్యాపారులు, రాజకీయ నాయకులు, యువకులు ఈ మోసాలకు ఎక్కువగా బలవుతున్నారని పేర్కొన్నారు. హనీ ట్రాప్ అంటే ఆకర్షణీయమైన వ్యక్తి స్నేహం లేదా ప్రేమ పేరుతో దగ్గరై, వ్యక్తిగత సమాచారం, వీడియోలు లేదా ఫోటోలు సేకరించి బ్లాక్ మెయిల్ చేయడమని వివరించారు. తెలియని ఫ్రెండ్ రిక్వెస్టులను అంగీకరించడం, వీడియో కాల్స్‌లో వ్యక్తిగతంగా ప్రవర్తించడం, భావోద్వేగాలకు లోనై రహస్యాలు చెప్పడం వల్ల ప్రజలు మోసపోతున్నారని తెలిపారు. ఒక్కసారి డబ్బు చెల్లించినా బ్లాక్ మెయిల్ ఆగదని, మోసగాళ్లు గ్యాంగ్‌లుగా పనిచేస్తారని హెచ్చరించారు. అనుమానాస్పద సందేశాలను వెంటనే బ్లాక్ చేయాలని, బ్లాక్ మెయిల్‌కు భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. హనీ ట్రాప్‌కు గురైన వారు ఆలస్యం చేయకుండా కుటుంబ సభ్యులు లేదా విశ్వసనీయుల సహాయం తీసుకుని సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని, వెంటనే చింతూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే చట్టపరమైన రక్షణ లభిస్తుందని ఎస్సై రమేష్ తెలిపారు. అప్రమత్తత, అవగాహన ఉంటే ఈ మోసాల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు.

# నారాయణపురం రేవులో చేపల కంపు భక్తులకు అవస్థలు, మహిళలకు ఆరోగ్య ముప్పు



**పెన్ పవర్ ఉంగుటూరు । ఫిబ్రవరి 08**
చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు సిద్ధం: గ్రామస్తుల హెచ్చరిక
ఏలూరు కాలువ తీరాన ఉన్న నారాయణపురం రేవు పరిసరాలు ప్రస్తుతం తీవ్ర దుర్గంధంతో మురికికూపంగా మారాయి. కొందరు చేపల వ్యాపారులు లాభాల కోసమే రేవు ప్రాంతాన్ని 'లైవ్ ఫిష్ మార్కెట్'గా మార్చడంతో సామాన్య ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
లైవ్ ఫిష్ పేరుతో రేవులో అక్రమ వ్యాపారం
చేపల విక్రయదారులు పెద్ద సంచుల్లో జీవించి ఉన్న చేపలను కాలువ రేవు నీటిలోనే ఉంచి అమ్మకాలు జరుపుతున్నారు. ఈ ప్రక్రియలో చేపల వ్యర్థాలు నీటిలో కలవడంతో కాలువ నీరు కలుషితమై, చుట్టుపక్కల ప్రాంతమంతా భరించలేని దుర్వాసనతో నిండిపోయింది.
మహిళల ఆరోగ్యంపై ప్రభావం
ఈ రేవులోనే నిత్యం స్నానాలు చేసే, బట్టలు ఉతికే మహిళలు చర్మ వ్యాధులు, ఇతర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలుష్య నీటితో తమ ఆరోగ్యం ప్రమాదంలో పడిందని వారు ఆందోళన చెందుతున్నారు.
ఆలయాల పవిత్రతకు భంగం
రేవు సమీపంలో పలు దేవాలయాలు ఉండటంతో భక్తులు ఆలయ దర్శనానికి ముందు కాలువలో కాళ్లు కడుక్కోవాల్సి వస్తోంది. అయితే చేపల కంపుతో ఆధ్యాత్మిక వాతావరణం పూర్తిగా దెబ్బతిందని భక్తులు వాపోతున్నారు. పవిత్ర ప్రాంతాన్ని ఇలా అపవిత్రం చేయడం తగదని వారు మండిపడుతున్నారు.
అధికారులు స్పందించాల్సిన సమయం ఇదే
ఈ సమస్యపై పంచాయతీ, ఇరిగేషన్, ఆరోగ్య శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం కంటే కొందరి వ్యాపార లాభాలే ముఖ్యమా? అని ప్రశ్నిస్తున్నారు.
గ్రామస్తుల డిమాండ్
తక్షణమే రేవు ప్రాంతంలో చేపల నిల్వలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నారాయణపురం గ్రామస్తులు, మహిళలు, భక్తులు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు.

# ఆశ్రమ పాఠశాలలో ఆహార నిర్లక్ష్యం:డిప్యూటీ వార్డెన్, కుక్ సస్పెన్షన్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 8 :** మారేడుమిల్లి మండలం దేవరపల్లి బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అందించిన మధ్యాహ్న భోజనం అనంతరం అనారోగ్య సమస్యలు తలెత్తిన ఘటనలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకున్నారు.డిప్యూటీ వార్డెన్ కె. గణపతి, కుక్ పి. లక్ష్మిని విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ ప్రకటించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 8వ తేదీ శనివారం విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసిన అనంతరం కొందరు విద్యార్థులు కడుపునొప్పి, వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు వారిని రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారని పేర్కొన్నారు.మొత్తం 62 మంది విద్యార్థులను పూర్తిస్థాయి వైద్య పరీక్షల అనంతరం ఆరోగ్యం మెరుగుపడినందున డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. మిగిలిన విద్యార్థులను కూడా సోమవారం (9వ తేదీ) ఆరోగ్యం స్థిరపడిన వెంటనే ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయనున్నట్లు వెల్లడించారు.
దేవరపల్లి ఆశ్రమ పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) డా. పి. సరిత ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.
అలాగే సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారి జె. శంభుడు పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించినందుకు షోకాజ్ నోటీసు జారీ చేయడంతో పాటు ప్రధానోపాధ్యాయులు డి. నాగేశ్వరరావుకు కూడా విధుల పట్ల నిర్లక్ష్యం కారణంగా షోకాజ్ నోటీసు అందజేసినట్లు తెలిపారు.ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులందరూ క్షేమంగా ఉన్నారని జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ వెల్లడించారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ధర్మవీర్ సంస్థ ఆధ్వర్యంలో ఏజెన్సీలో పలు శివాలయాలకు రుద్రాక్షలు అందజేత...

**అడ్డతీగల, పెన్ పవర్, ఫిబ్రవరి08:** రానున్న శివరాత్రిని పురస్కరించుకొని రాజమండ్రి ధర్మవీర్ సంస్థ ఆధ్వర్యంలో ఏజెన్సీలో పలు శివాలయాలకు రుద్రాక్షలు పూజా సామాగ్రి అందజేశారు. ధర్మవీర్ సంస్థ కు చెందిన విజయ్, వెల్లాల. నాగార్జున ఈ సామాగ్రిని వితరణ చేశారు. వై.రామవరం మండలం గొర్ర మంద శివాలయం కు పూతిగుంట గ్రామంలో వేంచేసియున్న ఉబ్బలింగేశ్వర స్వామి ఆలయంలోనూ అడ్డతీగల మండలం రాయపల్లి గ్రామంలో ఉబ్బలింగేశ్వర స్వామి ఆలయంలోనూ అడ్డతీగల ఉమానాగలింగేశ్వర స్వామి ఆలయంలోనూ నిమ్మలపాలెం పంచాయతీ లో స్వయంభూగా వెలసిన ఉబ్బలింగేశ్వర స్వామి ఆలయంలోనూ అడ్డతీగల లో నాగలింగేశ్వర స్వామి ఆలయంలోనూ తిమ్మాపురం పంచాయతీ బొంగరాలు పాడు లో మరియు రాజవొమ్మంగి మండలం జడ్డంగి లో స్వయంభుగా వెలిసిన శివాలయంలోనూ 3000 రుద్రాక్షలు పూజా సామాగ్రి ఆలయ కమిటీ వారికి అందజేశారు. ఈ సామాగ్రిని రానున్న శివరాత్రి పర్వదినమున భక్తులకు అందజేస్తామని ఆలయ పూజారులు తెలిపారు.





# మురుగు వ్యవస్థ..అస్తవ్యస్తం






**ఏలూరు పిబ్రవరి 8 పెన్‌పవర్ :**నగరపాలక సంస్థ మురుగు కాలువల నిర్వహణ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.పలు డివిజన్లలో మురుగు అంతా రోడ్లపైనే ఉంటొంది.అంతంత మాత్రంగా ఉన్న పారిశుధ్య నిర్వహణకు తోడు వందేళ్లనాటి శిధిల కాలువలతో నగరపాలికలోని పలు ప్రాంతాలు కంపుకొడుతున్నాయి.రోజుల తరబడి పూడికలు తొలగించక పోవడంతో పాటు ఎత్తుపల్లాల కాలువలోని మురుగు అంతా పైకి తన్నుకువచ్చి రహదారులను అధ్వానంగా మారుస్తున్నాయి.వర్షాల్లో పరిస్థితి మరీ దారుణంగా తయారై రాకపోకలకు ఇబ్బందులు తప్పడంలేదు.ఏలూరు మున్సిపాలిటి నగరపాలక సంస్థగా మారిన తరవాత డ్రైనేజీ వ్యవస్థ బాగుపడుతుందని అందరూ ఆశించారు.వందేళ్లకు పైగా గ్రామ పంచాయితీగా కొనసాగిన ఏలూరు లో అప్పటి కాలువల్లో ఏ మార్పు రాలేదు.దీనికి తోడు రోజురోజుకు వస్తరిస్తున్న నగరపాలికలో పక్కా మురుగు పారుదల వ్యవస్తకు ఎవ్వరూ చర్యలు తీసుకోలేదు.తగిన సిబ్బంది,వాహనాలు లేక పూడికతీత పనులు అరకొరగానే సాగుతున్నాయి.ఇక్కడ ఇంజనీర్లు సైతం కనీసం కొన్ని ప్రాంతాలలోనైనా వీటి పక్కా నిర్మాణానికి ఏ చర్యలు తీసుకోవడంలేదు.నిత్యం పలు డివిజన్లలో చెత్తా చెదారాలు ,ప్లాస్టిక్ వ్యర్దాలతో ఇవి నిండిపోతున్నాయి.తీసిన పూడిక,సిల్ట్ రోజుల తరబడి తొలగించడం లేదు.కొన్నింటిలో వ్యర్దాలన్నీ బయటకు వచ్చి రోడ్‌పైనే నిలిచిపోతున్నాయి.వీటిలోనే రాకపోకలు సాగించాల్సి రావడంతో జనం అవస్థలు పడుతున్నారు.అధికారులు రోడ్లు నిర్మిస్తున్నారు మినహా వీటి గురించి పట్టించుకోవడం లేదంటున్నారు.

రహదారిపైనే మురుగు : స్దానిక పడమర వీది గంగానమ్మ పోతురాజు బాబు గుడి ఆలయం వైపు వెళ్లే రోమురుగు నీరు రోడ్‌పై పారుతోంది.అటువైపుగా వేళ సమీపంలోని ప్రైవేటు పాఠశాలకు వెళ్లే విర్దార్దులు,దేవాలయాలకు వేళ్లే భక్తులు, పాదచారులు,వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.మురుగుపారుదల వ్యవస్ద తలెత్తడంతో ముక్కుమూసుకుని వెళ్లే పరిస్దితి ఉంది.వెంటనే ఇక్కడ మురుగు నిల్వ ఉండకుండా చేమాలని స్దానికులు నగరపాలక సంస్ద పారిశుధ్య విభాగం అధికారులను కోరుతున్నారు.

పూడిక తొలగదు : నగరపాలక సంస్ద 9వ డివిజన్ జాలిపూడి వెళ్లే రహదారిలోని పెట్రోల్ బంకు ఎదురు సందులో డ్రైనేజీ లో తీసిన పూడిక తొలగించకోపోవడంతో రహదారిపై ప్రయాణించే వాహన దారుల,
నివాసితులు ఇబ్బందులు పడుతున్నారు.
పూడికను తొలగించి పారిశుధ్య సమస్యలను తొలగించాలని ఆ ప్రాంతం ప్రజలు కోరుతున్నారు.

## సంక్షేమ అధికారుల పర్యవేక్షణ లోపమే

* మెనూ అమలు కాకపోవడానికి కారణమా?







**వై రామవరం, పెన్ పవర్,ఫిబ్రవరి 8 :** వసతి గృహాలలో సంక్షేమ అధికారుల పర్యవేక్షణ కొరవడం, గిరిజన వసతి గృహాలలో మెనూ అమలు కాకపోవడానికి కారణమని పోలవరం జిల్లా భారత్ ఆదివాసి పార్టీ ఇంచార్జ్ మద్దేటి అంజిరెడ్డి ఆరోపించారు.

జిల్లాలోని గిరిజన విద్యార్థుల వసతి గృహాలలో నిత్యం మెనూ సక్రమంగా అమలు కావడం లేదని ఆరోపిస్తున్నారు. నెలసరి మామూళ్ల కోసం సంక్షేమ అధికారులు వసతి గృహాలను సందర్శిస్తున్నారే తప్పా, మెనూ అమలుతీరును పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. ఈనెల నాలుగోవ తేదీన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోల్ల బొజ్జి రెడ్డి వై. రామవరం మండలం పనసల పాలెం ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించగా విద్యార్థులే మెనూ సక్రమంగా అమలు కావడం లేదని తెలిపారు అన్నారు. రహదారి ప్రక్కనే ఉన్న వసతి గృహాలలో మెనూ అమలు కాలేదంటే మారుమూలలలో ఉన్న వసతి గృహాల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని అంజిరెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. జనవరి నెలలో ఒకటవ తేదీన అడ్డతీగల లో మీటింగ్ ఏర్పాటు చేసిన సంక్షేమ అధికారి, ఫిబ్రవరి నెల ఒకటో తేదీన వసతి గృహాలలో సందర్శనకు వచ్చారంటే మామూలు వసూళ్లకే తప్పా పర్యవేక్షణకు కాదని అంజిరెడ్డి ఆరోపించారు. అడ్డతీగల సంక్షేమ అధికారి విధుల్లో జాయిన్ అయినప్పటి నుండి నేటి వరకు జరిగిన ప్రైవేట్ పర్చేజింగ్, ఆన్లైన్ మనీ ట్రావెల్, డైరెక్ట్ వసూళ్లపై సిబిఐతో విచారణ చేస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని ఆయన అంటున్నారు. పత్రికలలో అడ్డతీగల ఏటిడబ్ల్యుఓపై పలు కథనాలు వచ్చినా నేటి వరకు పై అధికారులు స్పందించిన దాఖలాలు లేవని అంజిరెడ్డి ఆరోపించారు. ఏ టి డబ్ల్యూ ఓ పై వచ్చిన అవినీతి ఆరోపణలు విషయమై ఎస్ టి కమిషన్ చైర్మన్, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## సీతానగరంలో ఆలయాల అభివృద్ధి కంబాల విరాళాలు

ఏడు ఆలయాలకు లక్ష రూపాయలు చొప్పున ఏడు లక్షలు రూపాయలు విరాళం





**సీతానగరం, పెన్ పవర్, ఫిబ్రవరి 08:** సీతానగరం మండలంలో పలు ఆలయాల అభివృద్ధికీ విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు శనివారం విరాళాలు అందించారు. మండలంలోని పలు దేవాలయాలను ఆయన సందర్శించారు. తొలిత ఆయనకు ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికీ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన గతంలో వివిధ ఆలయాలకు ప్రకటించిన విరాళాలను అందజేశారు. సింగవరం దుర్గమ్మ కాలనీలోని కోదండ రామాలయానికి లక్ష విరాళం కమిటీ సభ్యులకు అందించారు. అలాగే మండలంలోని లంకూరులోని ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయం రేకుల షెడ్ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందించారు. అలాగే లంకూరు ఏటిగట్టు పై యాదవులు నిర్మిస్తున్న శ్రీకృష్ణుడు ఆలయ నిర్మాణనికి లక్ష రూపాయలు విరాళం అందించారు. సీతానగరం మార్కెట్ యార్డ్ లోని ఆంజనేయ స్వామి విగ్రహానికి లక్ష రూపాయలు విరాళం అందించారు. రఘుదేవపురం ఆంజనేయ స్వామి ఆలయానికి లక్ష రూపాయలు విరాళం అందించారు. అలాగే లంకాలమ్మ ఆలయానికి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. రవీంద్రనాద్ కాలనీ రామాలయనికీ లక్ష రూపాయలు విరాళం అందించారు. అలాగే క్యాన్సర్ తో బాధపడుతున్న సింగవరం కాలనీకీ చెందిన పురంశెట్టి సత్యనారాయణకి వైద్య ఖర్చులకు 5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వలవల రాజా, పెందుర్తి దేవదాసు, పెందుర్తి అచ్యుత రామారావు, ఘంటా శ్రీను, కొండ్రపు ముత్యాలు, కాండ్ర వీరన్న, మట్టా శ్రీనివాసరావు, చీపురుపల్లి చిన్న అచ్చారావు, సింగవరం గ్రామ సర్పంచ్ సంగన చిన పోసియ్య,
కొచ్చర్ల సత్యనారాయణ, మట్టా వసంతరావు, మట్టా నాగేశ్వరరావు, పువ్వాడ కృష్ణ, మట్టా భూలోకం శ్రీను, మట్టా త్రిమూర్తులు, రామసేన సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం








* 300 మందికి వైద్య సేవలు
* 70 మందికి కంటి పరీక్షలు

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 08:**రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల, రాజమండ్రి ఆధ్వర్యంలో రంపచోడవరం మండలం సిరిగిందలపాడులో ఆదివారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ తెలిపారు.

ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మంది రోగులకు వైద్య సేవలు అందించామని ఆయన పేర్కొన్నారు. డా. టి.వి. సుబ్బారావు, డా. శ్రీనివాస్ రాయుడు, డా. ఐ. రాజేష్ ఖన్నా పాల్గొని రోగులను పరీక్షించి చికిత్స అందించారు. ఈ వైద్య శిబిరంలో 86 మందికి రక్తపరీక్షలు, 12 మందికి థైరాయిడ్ పరీక్షలు, ఇద్దరికీ ఈసీజీలు, 8 మందికి ఎక్స్‌రేలు, 12 మందికి ఫిజియోథెరపీ సేవలు అందించినట్లు తెలిపారు.అలాగే వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 30 మందికి కళ్లజోడ్లు పంపిణీ చేశారు. శస్త్రచికిత్స అవసరమైన 9 మందిని వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

శిబిరానికి హాజరైన రోగులు మరియు వారి సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మిషన్ సిబ్బంది, వైద్యసేవల సమన్వయకర్త కానుమొను శ్రీనివాస్, వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు, వెంకట శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి దూరంగా మాదేపల్లి బిసి కాలనీ





**ఏలూరు పిబ్రవరి 8 పెన్‌పవర్ :** ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి గ్రామ పంచాయితీ బిసి కాలనీలో ఉన్న 2వేల మంది ప్రజల అవసరాలకు సరిపడా మౌలిక వసతులు లేక అవస్దలు పడుతున్నారు. కనీస వసతులైన సీసీ రోడ్లు,మురుగునీటి కాలువలు వీధిదీపాల సమస్యలతో స్దానికులు ఇబ్బందులు పడుతున్నారు.అధికారులు కాలనీ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరింస్తుందడంతో ఏళ్ల తరబడి కాలనీ సమస్యలతో సతమతమవుతున్నారు.

డ్రైనేజీలు లేవు. రోజు రోజుకూ విస్తరిస్తున్న ఈ కాలనీలో పలు వీధులలో ఇప్పటికీ డ్రైనేజీలు,సీసీ రోడ్లులకు నోచుకోలేదు.4వ వార్డు ఏసయ్య ప్రార్దనా మందిరం వీధిలో డ్రైనేజీలు లేక మురుగునీరు ఇళ్లలోకి ప్రవేశిస్తోందని ఆ వీధిలో నివాసితులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలంలో డ్రైనేజీలలో నీరు ఇళ్లలోకి ప్రవేశించి ఇళ్లు డ్రైనేజీ మురుకి నీటితో నిండిపోతుందని,దుర్వాసన వెలువడి,రాత్రుళ్లు దోమలతో ఇబ్బంది పడుతున్నారు.

మురుగునీటి కాలువలు లేకపోవడంతో స్దానికుల ఇళ్ల నుండి వస్తున్న వాడుక నీరు బయటకు వెళ్లే మార్గం లేక ఖాళీ స్దలాలు,ఇళ్లలోకి ప్రవేశించి రహదారుల పక్కన నిల్వ ఉండి పోతోంది.గతంలో నిర్మించిన సీసీ కాలువలు సైతం అసంపూర్తిగానిలిచిపోవడంతో ఏళ్లు గడుస్తున్నా పునరుద్దరించకుండా నిర్లక్ష్యంగా వదిలివేశారు.వీధి దీపాల నిర్వహణ పట్టదు..

కాలనీలో వీధి దీపాల పంచాయితీ సిబ్బంది వీధి దీపాల నిర్వహణ విస్మరించారు.
పలు చోట్ల వీధి దీపాలు వెలగడంలేదు.కాలనీలో 4వార్డు ప్రార్దనా మందిరం వీధిలో వీధి లైటు 2 నెలలుగా వీదిలోని దీపాలు వెలగడం లేదని పంచాయితీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.పలు చోట్ల విద్యుత్ దీపాలు వెలిగి విద్యుత్ వృదా అవుతుండగా మరికొన్ని చోట్ల వీధి దీపాలు వెలగడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు.
రాత్రి వేళ చీకట్లు కమ్ముకుని ప్రజలు అవస్దలు పడుతున్నారు.

# భద్రాచలం కి పాదయాత్ర



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 8 ;** కాకినాడ జిల్లా అచ్చంపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి తెలంగాణ రాష్ట్రం భద్రాచలం శ్రీ సీతారామ చంద్రుని ఆలయానికి భక్తులు పాదయాత్ర చేస్తున్నట్లు ధర్మ ప్రచారక్ వేదుల జనార్ధన రావు తెలిపారు. ఆదివారం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో చేరుకొని అన్నప్రసాదాన్ని, జీలుగుమిల్లిలో అల్పాహార విందు స్వీకరించారు. లోక కళ్యాణార్థం హిందువులలో ధార్మిక చైతన్యం కోసం శ్రీ వాసుదేవ గురు స్వామీజీ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. సుమారు 200 మంది పైగా రామ భక్తులచే శ్రీరామ జపంతో, కాషాయ ధ్వజాలతో కాలినడకన భద్రాచలం పాదయాత్రకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి రాంబాబు, కక్కిరాల అప్పారావు, కొప్పుల చౌదరి రెడ్డి ,పసుపులేటి కృష్ణమోహన్, పైడిమర్ల జగన్మోహన్ రెడ్డి, బొంతు రామకృష్ణ ,కొనకల్ల కృష్ణారావు, ఊక సూర్యచంద్రరావు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రంపచోడవరంలో పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ రద్దు

- జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ రాజ్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 8:**
ప్రజా సమస్యల పరిష్కారార్థం ప్రతి సోమవారం జిల్లాస్థాయిలో రంపచోడవరం ఐ.టీ.డి.ఏ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు ఈ నెల 9వ తేదీ (సోమవారం) అనివార్య కారణాల వల్ల రద్దు చేయబడినట్లు పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ , ఐ.టీ.డి.ఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ తెలిపారు.అందువల్ల అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి సంబంధిత కార్యక్రమాలకు హాజరుకావద్దని ఆయన సూచించారు.

## బొడ్డు ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు..

- భారీ ర్యాలీగా బూరుగుపూడి బొడ్డు కార్యాలయం నుండి రాజమండ్రి..
- భారీ స్థాయిలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బొడ్డుకు ఘన స్వాగతం..





**కోరుకొండ, పెన్ పవర్, ఫిబ్రవరి 8:** తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రమాణ స్వీకారనికి తెలుగు తమ్ముళ్లు భారీగా బయలుదేరారు. ఆదివారం ఉదయం బూరుగుపూడి గేటు వద్ద తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుండి రాజమండ్రి చెరుకూరి కళ్యాణ మండపం వరకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ బైక్ ర్యాలీగా కళ్యాణ మండపానికి బొడ్డు వెంకటరమణ చౌదరితో బయలుదేరారు. అడుగడుగునా బొడ్డు వెంకటరమణ చౌదరికి హారతులతో గజమాలతో అభిమానులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మార్ని రాము, సూదిన గంగాధర్,అడపా వీరబాబు, మూతిన శివ మోహన్, పుప్పాల వెంకటరత్నం, మాత ప్రభు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి హిందువు ఆత్మ పరిశీలన చేసుకోవాలి : ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 08.**ప్రతి హిందువు హిందూధర్మ పరిరక్షణ కోసం ఆత్మ పరిశీలన చేసుకోవాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.ఒక పథకం ప్రకారం జరుగుతున్న హిందూ ధర్మ వ్యతిరేక ప్రచారాన్ని ప్రతి హిందువు అడ్డుకోవాలని సూచించారు. పెంటపాడు మండలం, అలంపురం గ్రామంలో శ్రీ వెంకటరమణ చారిటబుల్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు కొలనువాడ పెద్ద కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన భూశాంతి మహా యజ్ఞం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో హిందూధర్మ వ్యతిరేక ప్రచారం తీవ్రంగా జరుగుతుందని, హిందూ ధర్మాన్ని నాశనం చేయాలనే కుట్రలను అడ్డుకోవాలని అన్నారు. 2040 నాటికి దేశంలో హిందువులు రెండో స్థానానికి చేరే పరిస్థితి ఏర్పడిందని గణాంకాలు చెబుతున్నాయని అన్నారు. ఈ విషయం గురించి ప్రతి హిందువు ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆయన కోరారు. తాను అన్ని మతాలను గౌరవిస్తానని, హిందూ ధర్మానికి వ్యతిరేకంగా జరిగే కుట్రలను మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తానని అన్నారు. ఒక బస్సు డ్రైవర్ కొడుకుగా సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తాను వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతోనే ఎమ్మెల్యేనయ్యానని తెలిపారు. ఇది హిందూ ధర్మాన్ని అనుసరించటం వల్లే సాధ్యం మైందని ఎమ్మెల్యే సాక్ష్యం చెప్పారు. హిందూ ధర్మాన్ని అనుసరించడం వల్ల చేకూరిన ఫలితాలను గురించి సాక్ష్యం చెప్పాలని అది ప్రతి హిందువు బాధ్యతగా నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలంపురంలో కొలనువాడ పెద్ద కృష్ణంరాజు చేస్తున్న ఈ సేవా యజ్ఞంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. పెద్ద కృష్ణంరాజు సేవలు అసాధారణమైనవని ఆయన మన నియోజకవర్గంలో ఉండటం గర్వకారణమని ఎమ్మెల్యే అన్నారు. సుమారు 50 కోట్ల రూపాయల వ్యయం తో పేదలకు ఉచిత వైద్య సేవలు అందించే విధంగా ఆసుపత్రి నిర్మించడం గొప్ప విషయమని అన్నారు.ఈ ప్రాంగణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం,వృద్ధులు, ఆనాధల సేవ, అన్నదానం తదితర నిర్మాణాలు చేపట్టిన శ్రీ వెంకటరమణ సేవా ట్రస్ట్ వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. హిందూ పండుగలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. తాడేపల్లిగూడెంలో ఈ సంవత్సరం మూడు సంక్రాంతి పండుగలు జరుగుతాయని అన్నారు. జనవరిలో సంక్రాంతి, ఫిబ్రవరిలో అలంపురంలో పెద కృష్ణంరాజు మహా యజ్ఞం, మార్చిలో బలుసులమ్మ జాతర నిర్వహణ జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పీఠాధిపతులు, స్వామీజీలు, వేద పండితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ శాసనసభ్యులు ముల్లపూడి వెంకట కృష్ణారావు, గరిమెళ్ళ వెంకటరమణ సిద్ధాంతి, వంక రవీంద్ర, గన్ని వీరాంజనేయులు, పెంటపాడు మండలం జనసేన అధ్యక్షులు పుల్లా బాబి, పట్టణ అధ్యక్షులు వత్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, చాపల రమేష్, రామ లక్ష్మణ్, అలంపురం సొసైటీ అధ్యక్షులు ప్రసాద్, పేటిన గిరిధర్, పసల కొండబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# వచ్చే 2029 లోను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా సమిష్టి కృషి



- ఘనంగా జరిగిన తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గం ప్రమాణస్వీకారం
- అధ్యక్షుడు బొడ్డు తో సహా 44 మంది సభ్యులు ప్రమాణం
- హాజరైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా
- కూటమి నాయకులు కార్యకర్తలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఫిబ్రవరి 9:**కేంద్రంలోనూ , రాష్ట్రంలోను మోడీ, చంద్రబాబు నాయకత్వాలకు మద్దతిస్తూ వచ్చే 2029 లోను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా కూటమి పార్టీలతో సమిష్టి కృషి చేస్తామని తూర్పుగోదావరి జిల్లా దేశం పార్టీ నూతన జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి స్పష్టం చేశారు. తూర్పుగోదావరి జిల్లా కూటమీ పార్టీ నాయకుల, కార్యకర్తల సమక్షంలో అధ్యక్షుడు బొడ్డు, ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్ లతో సహా మరో 44 మంది జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం ఆదివారం స్థానిక చెరుకూరి వీర్రాజు కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. వీరి చేత మాజీ ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రమణ్యం ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ కూటమి పార్టీలతో కలిసి గత 20 24 ఎన్నికల నాటి గుణపాటాన్ని వైసీపీకి మరోసారి చెప్పాలన్నారు. బొడ్డు వెంకటరమణ సమర్థుడైన ఆయన నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ జిల్లాలో బలోపేతం అవుతుందని విశ్వాసం ఉందన్నారు. జిల్లా కార్యవర్గంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరిగిందని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన అధ్యక్షుడు బొడ్డు మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా త్వరలో గ్రామ, మండల స్థాయిలో విస్తృతంగా పర్యటించి కూటమి నాయకులను, కార్యకర్తలతో సమన్వయం చేసుకొని మరోసారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలాగా సమిష్టి కృషి జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాసు, మద్దిపాటి వెంకటరావు, శిరీష దేవి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, నాయకులు గన్ని కృష్ణ, నీరుకొండ వీరన్న చౌదరి, కే హారిక, బూరుగుపల్లి శేషారావు, యర్ర వేణుగోపాల రాయుడు, కుడిపూడి సత్తిబాబు, నిమ్మలపూడి గోవిందు, కొయ్యల రమణ , మొహమాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


# జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో గ్రామ, వార్డు ల్లో పల్లెనిద్ర

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఫిబ్రవరి 9 :**తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు నేర నివారణాత్మక పోలీసింగ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో "పల్లెనిద్ర(గ్రామ, వార్డు)" కార్యక్రమం చేపట్టారు.జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందస్తు చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.
పోలీసుప్రజల మధ్య నమ్మకం, సహకారం పెంపొందించుకోవడం ద్వారా నేరరహిత సమాజం సాధ్యమవుతుందన్నారు.తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు "పల్లెనిద్ర(గ్రామ, వార్డు)" చేసి ప్రజలతో మమేకమై వారి సమస్యలను, అక్కడి పరిస్థితులను గురించి తెలుసుకొని, నేరాల నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా పోలీసు అధికారులు కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామీణ/ వార్డు ప్రాంత ప్రజల భద్రత, అవగాహన, పోలీసుప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు .గ్రామాలు, వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకొని రావాలని, ఆ సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు.ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు , నూతన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు.



జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పూనుకుంటున్న వారి పట్ల కఠినమైన చర్యలు తీసుకుంటు న్నామన్నారు. డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మహిళా భద్రతా విధానాలు, సెల్ఫ్ డిఫెండింగ్ టెక్నిక్స్, సైబర్ నేరాలు, లోన్ యాప్‌లు, ట్రాఫిక్ నియమాలు, సోషల్ మీడియా మోసాలు, యాంటీ డ్రగ్స్, బాల్య వివాహాలు , శక్తి యాప్‌ల డౌన్‌లోడ్‌ల గురించి అవగాహన కలిగించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణ, ఆధారాల సేకరణలో కలిగే ప్రయోజనాలను వివరించారు.

# సుబ్బారావు పేట హైస్కూలు కి మొబైల్ సౌండ్ సిస్టంని బహుకరించారు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 08.**స్థానిక మున్సిపల్ హై స్కూల్ సుబ్బారావు పేట నందు సామాజిక సమరసత వేదిక మహిళా అధ్యక్షురాలు శ్రీమతి లీల సామాజిక సమరసత సహ సంయోజక్(మాజీ సైనిక ఉద్యోగి ) శ్రీ కాకరపర్తి మురళి ఆర్థిక సహకారంతో మొబైల్ సౌండ్ సిస్టంని పాఠశాలకు బహుకరించారు. అనంతరం దాత మురళి విద్యార్థులకు దేశభక్తి పెంపొందే విధంగా ప్రసంగించారు విద్యార్థి దశ నుంచే దేశం పట్ల అంకితభావం అవలంబించుకోవాలని అన్నారు . ఈ సౌండ్ సిస్టం వల్ల పాఠశాల విద్యార్థుల అసెంబ్లీ నిర్వహించేందుకు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించవచ్చని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ధనలక్ష్మి తెలిపారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి బిందు మాధవి మరియు ఎస్ఎంసి సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు దాతల సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో బురిడి సతీష్ పూర్వ విద్యార్థి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# త్వరలో రాజమండ్రి విమానాశ్రయ నూతన టెర్మినల్ ప్రారంభం

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 9:**రాజమండ్రి విమానాశ్రయంలో నిర్మాణంలో ఉన్న నూతన టెర్మినల్ భవన పనులను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్షించారు.
విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం విమానాశ్రయ అధికారులు, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో జరుగుతున్న టెర్మినల్ అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించిన మంత్రి, పనులను వేగవంతం చేసి మార్చి 31లోపు పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్ సంస్థకు ఆదేశాలు జారీ చేశారు.
నూతన టెర్మినల్ భవనం ఆధునిక సౌకర్యాలతో ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా రూపుదిద్దుకుంటున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. విమానాశ్రయ ప్రాంగణంలో కేంద్ర మంత్రి మొక్కను నాటారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని, రాజమహేంద్రవరం సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. .
ఈ నూతన టెర్మినల్ ద్వారా ప్రాంతీయ కనెక్టివిటీ, పర్యాటకం, ఆర్థిక వృద్ధికి మరింత ఊతం లభిస్తుందని, త్వరలో రాజమండ్రికి మరిన్ని విమాన సర్వీసులు ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బత్తుల బలరామ కృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ, విమానాశ్రయ డైరెక్టర్ ఎన్.కే. శ్రీకాంత్, టెర్మినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. రామాచారి, ఇంజనీర్ ప్రీతా, ప్రాజెక్ట్ డీజీఎంలు వి. శ్రీనివాస్, ఆర్.ఎస్.ఎం. మూర్తి, ఇంజనీరింగ్, ఎయిర్‌పోర్ట్ అధికారులు పాల్గొన్నారు.

## 5వ డివిజన్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన



**రాజమహేంద్రవరం , పెన్ పవర్, ఫిబ్రవరి 9**
ప్రజలు నివసించే ప్రాంతాల్లో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 5వ డివిజన్ మఠంవీధిలో రూ. 29 లక్షలతో చేపట్టనున్న సిసి డ్రైనేజి నిర్మాణం పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కూటమి నాయకులతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వ డివిజన్ మఠం వీధిలో డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేక స్థానిక ప్రజల సమస్యకు పరిష్కారం చూపించామన్నారు. ప్రజలు ఇబ్బంది పడకుండా సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. వైకాపా వారు అధికారంలో ఉన్నప్పుడు చిన్న చిన్న రోడ్లు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి అధికారులకు గుంతలు కనపడవు







- రహదారిపై ఎక్కడి గుంతలు అక్కడే
- ఆర్ అండ్ బి అధికారులు అసలు ఉన్నారా

**కూనవరం,పెన్ పవర్,ఫిబ్రవరి 8.**ఇటీవల రోడ్డు ప్రమాదాల కారణంగా అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోవడం,కుటుంబాలు రోడ్డున పడడం జరుగుతుంది.రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఆర్అండ్ బి రహదారుల మరమత్తులను చేపట్టింది.అందుకు ప్రత్యేక బడ్జెట్ కూడా కేటాయించింది.విలీన మండలాలలో రహదారుల పరిస్థితి ఘోరంగా ఉంది.ఎక్కడ చూసినా గుంతలే గుంతలు.ఇటీవల కూనవరం మండలంలో రోడ్ల మరమ్మత్తును ఆర్ అండ్ బి అధికారులు చేపట్టారు. రహదారులపై గుంతలు ఉన్న అక్కడక్కడ మరమ్మతులు చేయడం మామా అనిపించడం జరిగింది.టేకులబోరు సాయి ప్రశాంతి డిగ్రీ కళాశాల వద్ద రోడ్డుపై ఉన్న గుంత సగం పూడ్చి సగం పూడ్చ కుండా వదిలేశారు.కలవట్ల వద్ద రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద గుంతలు ఉన్న అధికారులకు మాత్రం కనిపించలేదు.జగ్గవరం క్రాస్ రోడ్డు వద్ద మరమ్మతులు చేపట్టారు కానీ పనిలో నాణ్యత లేక వారం రోజులకే రాళ్లు పైకి లేచి పోవడంతో అటుగా వెళుతున్న ద్విచక్ర వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. పనిలో కూడా నాణ్యత లేకుండా అధికారులు మమ అనిపిస్తున్నారు. రహదారులపై ఉన్న గుంతలను పూడ్చే క్రమంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం. అధికారులు పర్యవేక్షించి వదిలేసిన గుంతలను పుడ్చాలని,ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఉనికే లేని కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలు, ముఠాలు






- జిల్లాలో ముఠాల పోరు మధ్య సతమతమవుతున్న పార్టీ కేడర్
- పార్టీ అధిష్టానం వీటిపై దృష్టి పెట్టాలి
- పార్టీ రాజ్యాంగాన్ని అనుసరించి పనిచేయాలి
- కోఆర్డినేటర్‌ను నియమించే అధికారం వెంకట్‌కు లేదు
- సిటీ అధ్యక్షుడు లేకుండా సమావేశం ఎలా పెడతారు?
- కాంగ్రెస్ పార్లమెంట్ కోఆర్డినేటర్ టి .కె, నగర అధ్యక్షులు బాలేపల్లి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫైబ్రవరి 9**
ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ దాదాపు ఉనికే లేదు. 2014 నుంచి 2024 వరకు రెండు దఫాలుగా జరిగిన సాధారణ ఎన్నికల్లోను ఆ పార్టీ డిపాజిట్లు కూడా దక్కించుకోలేని దీనస్థితికి దిగజారిపోయి ఉనికి లేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న సంగతి విధితమే. ఇప్పటికే చాలామంది సీనియర్లు, పదవులు పొందిన ఉద్దండలు, మాజీ ప్రజా ప్రతినిధులు నేతలు దాదాపు 90 శాతం మంది వైసిపి తీర్థం పుచ్చుకొని ఆ పార్టీలో కొనసాగుతున్నారు. ఈ పరిస్థితుల్లో చోటామోటా నాయకులు, ఇతర పార్టీలకు వెళ్లలేని వారు, పార్టీ అంటే అభిమానం ఉన్నవారు అరా కోరగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. రాష్ట్రంలో ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ పార్టీని తిరిగి పునర్ వైభవం తీసుకురావడానికి ఫేస్ వాల్యూ కలిగిన సమర్థులైన పిసిసి అధ్యక్షులు గా ఆ పార్టీకి ఎవరు కనిపించడం లేదు. రాష్ట్ర విభజన అనంతరం పనిచేసిన పిసిసి అధ్యక్షులు సైతం అధిష్టానం నిర్ణయాల ప్రతి మేరకు చాలామంది మారిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వైయస్ షర్మిలారెడ్డి పీసీసీ అధ్యక్షురాలుగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పైనుంచి గ్రామస్థాయి వరకు వర్గాలు, ముఠాలతో సొంత పెత్తనాలు చేయడం ఆనవాయితీ. ఇదే వర్గ పోరు తూర్పుగోదావరి జిల్లాలోనూ, రాజమహేంద్రవరం నగరంలోనూ రాజ్యమేలడంతో పార్టీ క్యాడర్ సతమతమవుతుంది. రాష్ట్రంలో ఈ 18 నెలల కాలంలో గిడుగు రుద్రరాజు వంటి సీనియర్లు ఎందరో ఉండగా, ఇతర రాష్ట్రానికి చెందిన వైఎస్ షర్మిలారెడ్డిని ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలుగా చేయడం పట్ల రాష్ట్రంలోనూ, జిల్లాల్లోనూ పార్టీ సీనియర్ నాయకుల్లో ను, క్యాడర్లోను అసంతృప్తి, అసహనం నెలకొంది. ఇదే తీరు తూర్పుగోదావరి జిల్లాలోనూ వ్యక్తమవుతోంది. పీసీసీ అధ్యక్షురాలుగా షర్మిలా రెడ్డి ఎన్నికైన అనంతరం జిల్లా అధ్యక్ష పదవి టీ విశ్వేశ్వర రెడ్డికి ఇవ్వడం జరిగింది. ఆయనకు ఈ పదవి ఇవ్వడంతో చాలామంది జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో

తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా గత సాధారణ ఎన్నికల్లో రాజమండ్రి పోటీ చేసిన బోడా వెంకట్ పార్టీ అధిష్టానం నుంచి ఉత్తర్వులు తెచ్చుకోవడం జరిగింది.

నెల క్రితం వరకు టీకే జిల్లా అధ్యక్ష పదవి అకస్మాత్తుగా చేజారింది. దాంతో ఆయన జిల్లాలోని గ్రామాలు, మండలాల నాయకులను వెంటబెట్టుకుని పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి వద్దకు వెళ్లి రాజమండ్రి పార్లమెంటరీ కోఆర్డినేటర్ గా పదవి తెచ్చుకోవడం జరిగింది. దాంతో జిల్లాలో టీ కే వర్గం, బోడా వర్గం కాంగ్రెస్ పార్టీ కేడారు రెండుగా విడిపోయింది. ప్రతిష్టాత్మకమైన జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పేరు మార్పు ను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తున్న క్రమంలో జిల్లాలోనూ, నగరంలోను ఈ రెండు వర్గాలు వేరువేరుగా పోరాటాలు చేశాయి. దాదాపుగా క్యాడర్ లేని క్లిష్ట సమయంలో ఈ రెండు వర్గాలు చేస్తున్న టెంట్ల వద్దకు కనీసం టెంట్ నిండే కార్యకర్తలు లేని ఉద్యమంగా మారింది. 10 20 మందితో ఉన్న రెండు వర్గాల నాయకుల తీరు పై ప్రజల్లో ఈ పార్టీ పైన, ఈ వర్గ పోరు పైన విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ రెండు వర్గాలు ఇటీవల మీడియా సమావేశాలు నిర్వహించాయి. ఉనికి లేని కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలు అవసరమా ? సమన్వయం తో కలిసి పనిచేసే అవకాశాలు ఉన్నాయా కలిసి పనిచేస్తారా అని విలేకరులు అడిగిన ప్రశ్నలకు టి కే సమాధానమిస్తూ, కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని ఎవరీ వర్గాలు , ముఠాలు వారివేనని ఏ వర్గమైనా పార్టీ తరపున పని చేస్తామని అన్నారు.

బయట బయటపడిన వర్గ పోరు....

ఇది ఇలా ఉండగా , ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంట్ కోఆర్డినేటర్ టికె విశ్వేశ్వర రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్‌ల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వర్గ పోరు స్పష్టంగా బయట పడింది. ఈ సందర్భంగా వారు పార్టీలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వారు ఎవరైనా సరే పార్టీ రాజ్యాంగాన్ని అనుసరించి మాత్రమే పనిచేయాలని పార్లమెంట్ కోఆర్డినేటర్ టికె విశ్వేశ్వర రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్‌లు సూచించారు. వారు మాట్లాడుతూ సిటీ కోఆర్డ్నేటర్ వంటి పదవులను పిసిసి నియమించాలే తప్ప, జిల్లా అధ్యక్షునికి నియమించే అధికారం ఉండదన్నారు. ఇటీవల జిల్లా అధ్యక్షులు వెంకట్ నియమించిన నియామకాలు చెల్లవని స్పష్టం చేశారు. సిటీ అధ్యక్షుల బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ , పార్టీకి ఒక క్రమశిక్షణ, ఒక రాజ్యాంగం అంటూ ఉంటుందన్నారు. పార్టీలో ఎంతటి వారైనా సరే ఆ పరిధిలోనే పనిచేయాలి తప్ప పార్టీలో వర్గాలను పెంచి పోషించే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. సిటీలో ఏ సమావేశం జరిగినా దానికి పార్టీ సిటీ అధ్యక్షుడే అధ్యక్షత వహించాల్సి ఉంటుందన్నారు. అంతే తప్ప ఎవరి కార్యాలయంలోనో సమావేశాలు నిర్వహించడం సరికాదన్నారు. కొవ్వూరి శ్రీనివాస్‌ను సిటీ కోఆర్డినేటగా నియమించడానికి బోడ వెంకట్‌కు అధికారం లేదన్నారు. ఈ నియామకాలను పిసిసి అధ్యక్షురాలు నియమించాల్సి ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీలో ఉన్న అరిగెల అరుణకుమారి కూడా ఆ సమావేశానికి హాజరు కావడం ఏమి సందేశం ఇవ్వాలనుకున్నారని ప్రశ్నించారు. క్రమశిక్షణ కమిటీలో ఉన్న వారు పార్టీలో వర్గవిభేదాలు లేకుండా సమన్వయ పర్చాలని అంతే తప్ప విభేదాలు సృష్టించే విధంగా నిర్వహించిన సమావేశానికి హాజరు కావడం సరికాదన్నారు. బలోపేతం అవుతున్న పార్టీని బలహీన పరిచే విధానాలు అనుసరించడం మండిపడ్డారు. గతంలో టికె, తనకు మధ్య వచ్చిన విభేదాలపై పార్టీ అధిష్టానం పిలిపించి మాట్లాడిందని పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని సూచించిందని, ఆమేరకు కలిసి పనిచేస్తున్నామన్నారు. ఇటీవల పార్టీలో పదవుల నియామకానికి పరిశీలకులను పంపించి, వారి నివేదిక మేరకు తనను తిరిగి సిటీ అధ్యక్షునిగా నియమించడం జరిగిందన్నారు. టికె విషయంలో అన్యాయం జరిగిందన్నారు. లాబియింగ్ కారణంగానే ఆయనను తప్పించారన్నారు. . పిసిసి అనుమతి లేకుండా బోడా వెంకట్ ప్రకటించిన పదవులు చెల్లవని స్పష్టం చేశారు. ప్రత్యేక సమావేశం పెట్టిన వారు తమతో కలిసి పనిచేసిన వారేనని, వారికే గనుక పదవులు కావాలనుకుంటే తమతో కలిసి పనిచేస్తే వారి అర్హత మేరకు పదవుల కొరకు పిసిసికి సిఫారసు చేస్తామన్నారు. టికె విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పార్టీలో కొందరు అవగాహనరాహిత్యంతో వ్యవహరిస్తున్నారన్నారు. సిటీ అధ్యక్ష, కోఆర్డినేటర్ వంటి పదవులను కేలం పిసిసి మాత్రమే ప్రకటిస్తుందన్నారు. ప్రస్తుతం తాను రాజమహేంద్రవరం పార్లమెంట్ కోఆర్డినేటర్, సిటీ కోఆర్డినేటర్ రెండు పదవుల్లో ఉన్నామన్నారు. పార్లమెంట్ కోఆర్డినేటర్ పదవిలో తనను షర్మిలరెడ్డి నియమించారని, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలోని కోఆర్డినేటర్‌లను సమన్వయం చేసుకుని పనిచేయాలని సూచించారన్నారు. ఈనెల 13న మాజీ ఎంపి జేడి శీలం నగరానికి విచ్చేస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మోతా శారదా మాట్లాడుతూ తాము పార్టీ పట్ల అభిమానంతో పనిచేస్తున్నామే తప్ప పదవుల కోసం కాదన్నారు. పార్టీకి ఆదరణ పెరుగుతుందని, పార్టీలో గ్రూపులను ప్రోత్సహించడం ద్వారా పార్టీ పటిష్టతను దెబ్బతీయొద్దని సూచించారు. క్రమశిక్షణ కమిటీలో ఉన్న అరిగెల అరుణకుమారి కూడా ఆ సమావేశానికి హాజరుకావడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు.

# మహిళలభద్రత,బాలలరక్షణ,ఆన్‌లైన్ మోసాలు పై అవగాహన

-వి.ఆర్.పురం ఎస్.ఐ.సంతోష్,కుమార్,పోలీసు సిబ్బంది.

**వి.ఆర్.పురం పెన్. పవర్.పిబ్రవరి.8:**మండలంలోని ధర్మతాళ్ళగూడెంగ్రామంలో ఆదివారం వి.ఆర్.పురంఎస్.ఐ.సంతోష్,కుమార్,పోలీసు సిబ్బంది. ఆద్వర్యంలోరాష్ట్రంలోజరుగుతున్న వివిధసమస్యల పైప్రజలకువాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈఅవగాహన కార్యక్రమంలో వి.ఆర్.పురం ఎస్.ఐ.సంతోష్,కుమార్ మాట్లాడుతూ మహిళల భద్రత,బాలలరక్షణ,శాంతిభద్రతలు నేరాల నివారణ,సైబర్,నేరాలు,మోసాలు,జరుగుతున్ననేపథ్యంలోమండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వాహ నదారు లు ట్రాఫిక్,నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించాలని,ము ఖ్యంగా అపరిచితుల ఫోన్ కాల్స్,ఆన్‌లైన్ మోసాలు ఓ.టీ. పీ.కారణంగా జరిగే మోసాలను ప్రతిఒక్కరూ అరికట్టాల ని,సూచించారు.అనుమానాస్పదమైన వ్యక్తులు ఎక్కడైనా కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, కోరారు.అనంతరం మండల ప్రధాన రహదారి పైతిరిగే వాహనాలను తనిఖీచేశారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది.వాహనదారులు గ్రామస్తులు మహిళలు,తదిత రులు పాల్గొన్నారు.



## భూశాంతి మహా యజ్ఞము కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల (బాబ్జి), నాయకులు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 08.** పెంటపాడు మండలం అలంపురం గ్రామం నందు వెంకటరమణ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ శ్రీ కొలనువాడ కృష్ణ రాజు నిర్వహిస్తున్న సాదు గో అశ్వగజ సహిత చతుర్వేద పూర్వక భూశాంతి మహా యజ్ఞము కార్యక్రమంలో పాల్గొన్న తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి), కిలపర్తి వెంకట్రావు, ఆకాశపు స్వామి, పట్నాల రాంపండు, సబ్నివిసు కృష్ణమోహన్, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పారిచర్ల ప్రసాద్,పుట్ట దివాకర్, అంజూరి శ్రీనివాస్, ముత్యాల శ్రీనివాస్, ముప్పిడి రమేష్, దలై తిరుమలరావు మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## బొడ్డుకు కరెన్సీ నోట్లతో భారీ గజమాల..

- బూరుగుపూడి తెలుగుదేశం పార్టీ నాయకులు మూతిన శివ మోహన్..



**కోరుకొండ, పెన్ పవర్, ఫిబ్రవరి 8:** తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రమాణ స్వీకారానికి బయలుదేరుతూ బూరుగుపూడి గ్రామనికి విచ్చేసిన ఆయనకు తెలుగుదేశం పార్టీ నాయకులు మూతిన శివ మోహన్ కుమారుడు కుమార్తె బొడ్డు వెంకటరమణ చౌదరి కు కరెన్సీ నోట్లతో భారీ గజమాల సత్కరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి హారతులు పట్టారు.ఈ కార్యక్రమంలో షిరిడి సాయిబాబా ఆలయ గురువర్యులు మామిడిపల్లి రాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కంటే కేశవరావు,కంటే గణపతి,సాబిన శ్రీనివాస్ చౌదరి, లకం సాని రాంబాబు, మూతిన ప్రసాద్, వసంత కుమార్, కంటే రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు నృత్యం, సంగీతంలోనూ, శిక్షణ ఇప్పించడం అభినందనీయం



**రాజమహేంద్రవరం , పెన్ పవర్, ఫిబ్రవరి 9:** స్తానిక ఆనంకళాకేంద్రం లో నీర్వహించిన నాట్య కళా తరంగిణి సంగీత నృత్యోత్సవం కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న టీడీపీ యువ నాయకులు ఆరోగ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గోరంట్ల రవిరామ్ కిరణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవి రామ్ కిరణ్ మాట్లాడుతూ నాట్యచారిణి శ్రీమతి గాయత్రి పట్నాయక్ ఆధ్వర్యంలో గత రెండు రోజులగా నిర్వహిస్తున్న సంగీత నృత్యోత్సవం అభినందనీయమన్నారు.

నృత్యం ప్రదర్శించిన చిన్నారులకు, అభినందనలు తెలియజేస్తూ, సాంస్కృతిక, కార్యక్రమాలకు కళలకు,పుట్టినిల్లు నగరమన్నారు. ఆనం కలకేంద్రం ఆడిటోరియం నుండి ఎంతో మంది ప్రతిభవంతులు సినిమా రంగాల్లో, కళల రంగాల్లోను గొప్ప స్థాయిలో ఉన్నారని చిన్నారులు కూడా ఉన్నత స్థాయి కీ ఎదగాలని కోరుకుంటున్నారని రవి రామ్ కిరణ్ అన్నారు. నేటి సమాజంలో పాశ్చాత్య కళలును ప్రోత్సహిస్తు సాంస్కృతిని, దూరం చేసుకుంటున్నామని కళాలకు, సంప్రాదాయాలకు, విలువలు నిస్తూ పిల్లలకు నృత్యం, సంగీతంలోనూ, శిక్షణ ఇప్పిస్తున్న పిల్లల తల్లిదండ్రులకు, కళారంగాన్ని ప్రోత్సహిస్తిన్నా గురువులకు ధన్యవాదములు తెలియజేసారు . ఇటువంటి కార్యక్రమాల్లో గోరంట్ల శాంతరావు ఫౌండేషన్ ప్రోత్సాహం ఉంటుందన్నారు.అనంతరం గాయత్రి పట్నాయక్ కళా బృందం సాలువాతో సత్కారించి సన్మానం నిర్వహించి జ్ఞపికను అందజేసారు.ద

## మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ కమిటీలు ఏర్పాటు. శ్రీరామ మూర్తి.



**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 8.** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతలో భాగంగా డివిజన్ కమిటీలు నియోజకవర్గ ఇన్చార్జి తానేటి వనిత ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి తెలిపారు. గోపాలపురంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రముఖులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామమూర్తి మాట్లాడుతూ మండలాన్ని నాలుగు డివిజన్లుగా విభజించడం జరిగిందన్నారు. మొదటి డివిజన్ కి గోపాల పురానికి చెందిన కూసం రామ్మోహన్ రెడ్డి, వాదాలకుంట గ్రామానికి చెందిన గెడ అమ్మన్న బాబు లను నియమించడం జరిగిందన్నారు. అలాగే రెండో డివిజన్ కి వెంకటాయపాలెం గ్రామానికి చెందిన దుగ్గిరాల రమేష్ బాబు, వేళ్ళ చింతల గూడెం గ్రామానికి చెందిన పిన్నమనేని చిన్నబాబు, మూడో డివిజన్ కి దొండపూడి గ్రామానికి చెందిన పోతిరెడ్డి నాగరాజు, రాజం పాలెం గ్రామానికి చెందిన కురుకూరి నాగేశ్వరరావు, నాలుగో డివిజన్ కి కొవ్వూరు పాడు గ్రామానికి చెందిన చిలక లక్ష్మణస్వామి, రేగులకుంట గ్రామానికి చెందిన ఇళ్ల శ్రీరామమూర్తిని నియమించడం జరిగిందన్నారు. డివిజనల్ ముఖ్యులుగా పఠాన్ అన్సర్ భాష, సాలి వేణు, కాకులపాటి శ్రీను, ముల్లంగి శ్రీనివాసరెడ్డి లను నియమించమన్నారు. వీరంతా పార్టీని పర్యవేక్షిస్తూ అభివృద్ధికి కృషి చేస్తారని శ్రీరామ మూర్తి తెలిపారు. అలాగే అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించడానికి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్తున్నారు. ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని శ్రీరామ్మూర్తి అన్నారు.ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రెడ్డి, పార్టీజిల్లా రైతు సంఘం అధ్యక్షులు వల్లభనేని సత్యనారాయణ, ముల్లంగి శ్రీనివాసరెడ్డి, అన్సర్ భాష, జేష్ట తారక రామారావు, ఇళ్ల శ్రీరామమూర్తి తదితరులు ఉన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# వాలంటైన్స్ డే ఎఫెక్ట్... హోటల్ రూమ్ బుక్కింగ్స్ ఏ రేంజ్ లో పెరిగాయంటే..!

**హైదరాబాద్ పెన్ పవర్:** సాధారణంగా వాలంటైన్స్ డే రోజు పార్కులు, రెస్టారెంట్లు, సినిమాహాళ్లలోని కార్నర్ సీట్లు హౌస్ ఫుల్ గా ఉండేవని అంటారు. అయితే ప్రస్తుతం వాటి స్థానంలో హోటల్ రూమ్స్ వచ్చాయనే విషయం ఆసక్తిగా మారింది. వాస్తవానికి డిసెంబర్ 31 రాత్రికి కూడా హోటల్ రూమ్ బుక్కింగ్స్ రికార్డులు సృష్టించాయని నివేదికలు వెలువడగా.. తాజాగా అంతకు మించి అన్నట్లుగా వాలంటైన్స్ డే వీకెండ్ లో హోటల్ రూమ్ బుక్కింగ్స్ విపరీతంగా పెరిగాయని అంటున్నారు. అవును... వాలంటైన్స్ డే వీకెండ్ లో బుక్కింగ్స్ లో గణనీయమైన పెరుగుదల ఉందని హోటళ్లు, ట్రావెల్ కంపెనీలు నివేదిస్తున్నాయి. దీంతో.. భారతీయ జంటల ప్రేమికుల దినోత్సవ వేడుకల్లో భారీ మార్పు కనిపిస్తుందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. క్లియర్ ట్రిప్ డేటా ప్రకారం...వాలంటైన్స్ డే రోజు హోటల్ బుక్కింగ్స్ గత ఏడాదితో పోలిస్తే సుమారు 175 శాతానికి పైగా పెరిగాయి! ఆ వీకెండ్ ఫిబ్రవరి 13 – 16 మధ్య బుక్కింగ్స్ గత ఏడాదితో పోలిస్తే 58% పెరిగాయని చెబుతున్నారు.

అదారా కంపెనీ డేటా ప్రకారం బుక్కింగ్ ల పెరుగుదలలో ప్రధానంగా దేశంలో ఆగ్రా ముందుంది. ఇక్కడ తాజ్ మహల్ ప్రేమికులను ఎక్కువగా ఆకర్షిస్తుందని అంటున్నారు. ఆ తర్వాత స్థానంలో జైసల్మేర్ ఉండగా... ఇక్కడ జంటలు థార్ ఎడారిలో షాంపైన్ ఈవినింగ్స్ కోసం పరితపిస్తుంటాయని అంటున్నారు. ఆ తర్వాత స్థానాల్లో వరుసగా మడికేరి, పుదుచ్చేరి, గోవా, ఉదయ్ పూర్, బెంగళూరు, ఊటీ ఉన్నాయి. ఈ ప్రాంతాల వైపే జంటలు ఎక్కువగా మొగ్గు చూపిస్తున్నాయని అంటున్నారు. ఈ సందర్భంగా స్పందించిన అరయ్య హోటల్స్ & రిసార్ట్స్ వ్యవస్థాపకురాలు, సీఈఓ అమృద నాయర్.. ఈ ఏడాది స్పష్టమైన పెరుగుదలను మరింత స్పష్టంగా చూస్తున్నామని.. తమ రిసార్ట్ ల పోర్ట్ ఫోలియోలో బుక్కింగ్స్ 58% నుంచి 110% వరకూ ఉన్నాయని తెలిపారు. ఇదే సమయంలో... ఆగ్రా, జైపూర్, గోవా, గురుగ్రామ్ లలో తమ ప్రాపర్టీలకు డిమాండ్ లో బలమైన పెరుగుదల కనిపిస్తుందని ఐటీసీ హోటల్స్ వెల్లడించింది. అయితే.. ఈ పెరుగుదలను కేవలం శృంగార విహారయాత్రలుగా మాత్రమే చూడనవసరం లేదని.. ఈ బిజీ లైఫ్ స్టైల్ లో జంటలు పరిపూర్ణమైన, ఎలాంటి అంతరాయం లేని ఏకాంతాన్ని కోరుకుంటున్నట్లుగా చూడొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.



**అమెరికాలోనూ ఎఫెక్ట్ ఫుల్ గా కనిపిస్తోంది!:**
ఈ వాలంటైన్స్ డే విహారయాత్రల ఎఫెక్ట్ భారత్ తో పాటు అమెరికాలోనూ తీవ్రంగానే ఉందని నివేదికలు చెబుతున్నాయి. ఈ క్రమంలో... వాలంటైన్స్ డే వీకెండ్ లో యూఎస్ నుంచి బయలుదేరే రౌండ్ ట్రిప్ విమానాల కోసం 1.6 మిలియన్లకు పైగా ట్రావెల్ ప్లాన్స్ చేసుకున్నారని చెబుతున్నారు. ఇది గత ఏడాదితో పోలిస్తే 5శాతం పెరుగుదల అని అంటున్నారు. ఇందులో 77% దేశీయ ప్రయాణాలు కాగా 23% అంతర్జాతీయ ప్రయాణాలు. ఈ క్రమంలో ప్రధాన గమ్యస్థానంగా మెక్సికో ఉందని చెబుతున్నారు.


03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


## తమిళ సీఎం స్టాలిన్ తో జగన్ మంతనాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ తమిళనాడు సీఎం డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ మధ్య అరుదైన కలయిక జరిగింది. ఈ ఇద్దరూ ఒకరిని ఒకరు పలకరించుకోవడంతో పాటు కొంత సేపు ముచ్చటించుకోవడం వర్తమాన రాజకీయాల్లో ఒక విధంగా చూస్తే హాట్ టాపిక్ గా ఉంది అని చెప్పాలి. ఎందుకంటే ఇండియా కూటమిలో స్టాలిన్ కీలకంగా ఉంటూ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీయేకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఇక జగన్ వైపు నుంచి చూస్తే ఆయన ఏ కూటమిలో లేరు కానీ ఏపీలో ఎన్డీయే కూటమితో పోరాడుతున్నారు. అందులోనూ ప్రత్యేకించి టీడీపీతోనే ఆయనకు రాజకీయ వైరం ఉంది. ఇదే ఇద్దరి మధ్యన తేడా. అయితే స్టాలిన్ జగన్ ల మధ్య మాత్రం మంచి స్నేహ బంధం ఉంది. అంతే కాదు ఇద్దరూ రాజకీయంగా తమ సత్తా చాటుకున్న వారే, ఇద్దరి తండ్రులూ దిగ్గజ నేతలు, మాజీ ముఖ్యమంత్రులు. ఈ ఇద్దరూ కూడా తండ్రి వారసత్వాన్ని అంది పుచ్చుకుని తమను తాముగా రుజువు చేసుకున్న వారుగా ఉండడం విశేషం.

**అరుదైన కలయిక అక్కడ :**
జగన్ ఎవరినీ సాధారణంగా కలవరు అని చెబుతారు. ఎక్కడికీ కూడా ఆయన పెద్దగా వెళ్ళేది ఉండదు, కానీ చెన్నైకి జగన్ వెళ్ళాల్సి వచ్చింది. చెన్నైలో తన సోదరుడు వైఎస్ సునీల్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకకు జగన్ వెళ్ళారు. ఇదే వివాహ వేడుకలు తమిళనాడుకు చెందిన రాజకీయ సినీ ప్రముఖులు అంతా హాజరయ్యారు. అలా వచ్చిన వారిలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా ఉన్నారు. అలా వేడుకకు వచ్చిన తమిళనాడు సీఎం స్టాలిన్ ను వైఎస్ జగన్ కలిశారు. కొద్దిసేపు ఇద్దరూ కూడా మాట్లాడుకున్నారు. మరి ఏమి మాట్లాడుకున్నారు అన్నది ఎవరికీ తెలియకపోయినా ఈ సన్నివేశం మాత్రం అందరికీ ఆకట్టుకుంది. వర్తమాన రాజకీయాల్లో రెండు పొరుగు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు కీలక ప్రాంతీయ పార్టీల అధినేతలు కలిసి కూర్చుని మాట్లాడుకోవడం అంటే దాని మీద చర్చ అయితే మొదలైపోతుంది. ఇపుడు అదే జరుగుతోంది. సోషల్ మీడియాలో ఇదే వైరల్ అవుతోంది కూడా.

**తమిళ స్టార్ సూర్యతో :**
అంతే కాదు ఈ పెళ్ళికి వచ్చిన తమిళ స్టార్ సూర్య ఆయన సోదరుడు హీరో కార్తీలతో కూడా జగన్ ఎంతో ఉత్సాహంగా గడపడం సైతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక ఈ పెళ్ళి మండపంలో జగన్ అయితే మొదటి వరసలో కూర్చున్నారు. హీరోలు సూర్య కార్తీలు రాగానే జగన్ వారిద్దరిని తానే స్వయంగా పలకరించి హగ్ చేసుకున్న దృశ్యాలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. ఇక ఈ ముగ్గురూ కలసి ముచ్చట్లు పెట్టడం కూడా వీడియో బైట్లను అభిమానులు సోషల్ మీడియాలో పెట్టేశారు

## ప్రభుత్వ భూమిలో ఏళ్లుగా ఉన్నా, పన్ను కట్టినా... హైకోర్టు కీలక వ్యాఖ్యలు!

**హైదరాబాద్ పెన్ పవర్:** విజయవాడలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణం కోసం తమ భూములు తీసుకున్నందుకు భూ సేకరణ చట్టం – 2013 కింద పరిహారం చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలంటూ పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ మేరకు విజయవాడ గుణదల ప్రాంతానికి చెందిన పలువురు 2020, 2022 ప్రాంతంలో రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా... ఈ భూమిలో తాము తమ పూర్వీకుల కాలం నుంచి ఉంటున్నామని తెలిపారు. దీనిపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అవును... విజయవాడలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం తీసుకున్న తమ భూములకు పరిహారం ఇప్పించాలని.. తాము అక్కడ క్రమం తప్పకుండా ఆస్తి పన్ను చెల్లిస్తున్నామని.. విద్యుత్ కనెక్షన్ తో పాటు మున్సిపల్ వాటర్ కనెక్షన్స్ కూడా ఉన్నాయని.. తాము భూమి లేని పేదలమని, ఇక్కడే చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నామని.. తమ భూములు తీసుకున్నందుకు పరిహారం చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలని.. తమకు న్యాయం చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా.. పిటిషనర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారని.. రెవెన్యూ రికార్డుల ప్రకారం అక్కడ శ్మశానవాటిక, కాలువ ఉన్నాయని తెలిపారు. ఇదే సమయంలో... పన్నులు చెల్లించినంత మాత్రాన్న వారికి హక్కులు రావని.. వారే ఆ భూములకు యజమానులు అనేందుకు వారి వద్ద ఎలాంటి డాక్యుమెంట్లూ లేవని.. అయినప్పటికీ మానవీయ కోణంలో వారికి 114 ఇళ్లు కేటాయించామని చెబుతూ.. వారు పరిహారం పొందేందుకు అనర్హులని తెలిపారు. ఈ సమయంలో.. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్... భూ యజమానులు, ప్రభావిత కుటుంబాలకు సముచిత పరిహారం అందించడానికి భూసేకరణ చట్టం – 2013ని తీసుకొచ్చారని.. భూమి కోల్పోయినవారు నిరాశ్రయులవ్వకుండా వారి స్థితిగతులను మెరుగుపరచాలన్నది ఆ చట్టం ఉద్దేశ్యమే తప్ప.. అది ఆక్రమదారుల ప్రయోజనాల కోసం తెచ్చింది కాదని.. చట్టబద్ధ యజమానులు మాత్రమే ఈ చట్ట ప్రయోజనాలకు అర్హులని అన్నారు. ఇదే సమయంలో... ప్రభుత్వ భూమి దశాబ్దాలుగా అనుభవంలో ఉన్నప్పటికీ దానిని ఆక్రమించినవారు ఆక్రమణదారులే అవుతారు తప్ప చట్టబద్ధమైన యాజమాన్య హక్కులున్నవారితో సమానంగా పరిహారం కోరజాలరని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా పిటిషనర్లు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేశారు!


# 'సారీ' మాత్రం చెబితే సరిపోదు జగన్... అర్ణబ్ గోస్వామి సంచలన వ్యాఖ్యలు!

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో అత్యంత తీవ్ర చర్చనీయాంశంగా ఉన్న తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం జాతీయ మీడియాలోనూ హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటికే ఈ విషయంపై ఏపీలో ప్రభుత్వానికి, ప్రతిపక్షానికీ మధ్య మాటల యుద్ధాలు, తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో తాజాగా ఈ విషయంపై రిపబ్లిక్ టీవీ ఎడిటర్ ఇన్ చీఫ్ అర్ణబ్ గోస్వామి స్పందిస్తూ... మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా 'క్షమాపణ' డిమాండ్ చేశారు!అవును... ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో అత్యంత తీవ్ర చర్చనీయాంశంగా మారిన తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంపై అర్ణబ్ గోస్వామి స్పందిస్తూ... జగన్ పై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇందులో భాగంగా... నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదని వాదించడంలో అర్థమేంటి జగన్? మీ ప్రభుత్వ హయాంలో టీటీడీకి పంపిన నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందన్నది వాస్తవం కాదా? మీ మతవిశ్వాసాలతో ఎవరైనా ఆడుకుంటే ఊరుకుంటరా? హిందువుల మనోభావాల్ని దెబ్బతీసేందుకు ఎలా అనుమతించారు?అంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై అర్ణబ్ గోస్వామి ప్రశ్నల వర్షం కురిపించారు. ఇదే సమయంలో.. దేశవ్యాప్తంగా తిరుమల లడ్డూ ప్రసాదం పొందడాన్ని గొప్ప ఆశీర్వచనంగా హిందువులంతా పరిగణిస్తారు.. అలాంటి స్వామివారికి భక్తిశ్రద్ధలతో సమర్పించే లడ్డూను రసాయనాలతో కూడిన సింథటిక్ నెయ్యితో చేశారు.. ఇది దేశంలో 100 కోట్లకు పైగా ఉన్న హిందువుల



మనోభావాలను నేరుగా దెబ్బతీసినట్టే. నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదు కాబట్టి ఇది పెద్ద విషయం కాదు అనడం సెంటిమెంట్స్ తో ఆడుకోవడమే అని అర్ణబ్ పేర్కొన్నారు.
ఇదే క్రమంలో... సీబీఐ దర్యాప్తులో కల్తీ నెయ్యి వాడినట్లు రుజువైందని.. హిందువుల విశ్వాసాల్ని దెబ్బతీయడానికి ఇంత భారీ కుట్రకు ఎందుకు పాల్పడ్డారు.. 300 ఏళ్లుగా శుద్ధమైన నెయ్యితో లడ్డూ ప్రసాదాలు చేసే పవిత్ర సంప్రదాయాన్ని ఐదేళ్లలో నాశనం చేశారు.. సిట్ నివేదిక మీకు క్లీన్ చీట్ ఇవ్వలేదు.. ఈ ఘోరతప్పిదానికి 'సారీ' అని మాత్రం చెబితే సరిపోదు.. దేశ ప్రజల ముందు చేతులు జోడించి క్షమించాలని వేడుకోండి.. మరో మార్గం లేదు జగన్ అని అర్ణబ్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి!

# కూటమి ప్రభుత్వం మహిళలకు సూపర్ న్యూస్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం మహిళలకు గుడ్ న్యూస్ చెప్పింది. కొత్త పథకం అమలుకు గ్రౌండ్ ప్రిపేర్ చేస్తుంది. ఉచితంగా యాభై వేల రూపాయలు ఇచ్చేందుకు సిద్ధమవుతుంది. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినప్పటికీ మహిళలకు పథకాల అమలు విషయంలో ముందుంటారు. డ్వాక్రాసంఘాల ఏర్పాటు చేసిన మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా గతంలోనే చేశారు. వారికి గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఇప్పుడు తాజాగా వారికి స్వయం ఉపాధి పథకం అమలుచేస్తే వారు మరింత ఆర్థికంగా బలోపేతం అవుతారని భావించి చంద్రబాబు విశ్వసిస్తారు. పట్టణాలు, నగరాల్లో మహిళలకు ఆర్థిక చేయూతను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం పట్టణంలో ఉండే పేద మహిళల కోసం నూతనంగా ఎగ్ మార్ట్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాకు పది ఎగ్ మార్ట్ ల చొప్పున రాష్ట్రంలో 260 మార్ట్ లను ఏర్పాటు చేయడానికి ప్రణాళికను సిద్ధం చేసింది. నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ నేతృత్వంలో ఒక్కొక్క ఎగ్ మార్ట్ కు యాభై వేల రూపాయలు ఉచితంగా ఇవ్వనుంది. ఇందుకోసం ఎంపికయిన మహిళలకు శిక్షణ కూడా ఇవ్వనుంది. ఈ యాభై వేల రూపాయలలో ముప్ఫయి ఐదు వేల రూపాయలతో ఎగ్ కార్ట్ ను ఏర్పాటు చేసుకోవాలి. మరో పదిహేను వేల విలువైన కోడిగుడ్లను సరఫరా చేస్తారు. గుడ్డు పౌష్టికాహారం కావడంతో వాటిని తినేందుకు కూడా అందరూ ఇష్టపడతారు.

**గుడ్డుతో వివిధ రకాల ఆహార పదార్థాలను...**
గుడ్డుతో వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయించుకునే వీలును పట్టణ పేదలకు కల్పించారు. వీరు యాభై వేల రూపాయలు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. ఎగ్ మార్ట్ లను జిల్లా కేంద్రాలతో పాటు రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలు, నగరాల్లో ఏర్పాటు చేసుకోవచ్చు. మెయిన్ రోడ్లలో, ముఖ్యమైన ప్రాంతాల్లో వీరికి ఎగ్ కార్ట్ పెట్టుకునేందుకు స్థానిక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు అనుమతులు మంజూరు చేస్తాయి. అయితే ఈ ఎగ్ మార్ట్ లు పెట్టుకోవాలంటే ముందుగా స్వీయ ధృవీకరణ పత్రాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. పదిహేను అంశాలు ఇందులో ఉంటాయి. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకూ ఎలాంటి ప్రభుత్వ సాయాన్ని నోచుకోని వారు ఈ ఎగ్ మార్ట్ ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చంటున్నారు. ఈ నెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేసి ఎగ్ మార్ట్ లను మార్చి నుంచి ఏర్పాటు చేయడానికి అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు.

# టీ20 వరల్డ్ కప్: ఆఫ్ఘనిస్థాన్ పై న్యూజిలాండ్ ఈజీ విక్టరీ

**183 పరుగుల భారీ లక్ష్యాన్ని 5 వికెట్లు కోల్పోయి ఛేదించిన కివీస్**

**ఆఫ్ఘన్ బ్యాటర్ గుల్బదిన్ నయీబ్ (63) మెరుపు ఇన్నింగ్స్**

**కివీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన సీఫర్ట్ (65), ఫిలిప్స్ (42)**

**13 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్‌ను ముగించిన న్యూజిలాండ్**



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ గెలుపు బోణీ కొట్టింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 183 పరుగుల భారీ లక్ష్యాన్ని కివీస్ జట్టు 17.5 ఓవర్లలోనే ఛేదించి టోర్నీలో తమ తొలి గెలుపును నమోదు చేసుకుంది. భారీ లక్ష్యఛేదనలో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. 14 పరుగులకే ఓపెనర్ ఫిన్ అలెన్ (1), రచిన్ రవీంద్ర (0) వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో వికెట్ కీపర్ టిమ్ సీఫర్ట్ (65), గ్లెన్ ఫిలిప్స్ (42) అద్భుతమైన భాగస్వామ్యం నెలకొల్పారు. వీరిద్దరూ దూకుడుగా ఆడి జట్టును విజయానికి చేరువ చేశారు. చివర్లో డారిల్ మిచెల్ (25 నాటౌట్), కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (17 నాటౌట్) వేగంగా ఆడి మరో 13 బంతులు మిగిలి ఉండగానే జట్టుకు విజయాన్ని అందించారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆఫ్ఘనిస్థాన్‌కు మంచి ఆరంభం లభించలేదు. అయితే, మిడిల్ ఆర్డర్‌లో గుల్బదిన్ నయీబ్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. కేవలం 35 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 63 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతనికి తోడుగా సెదికుల్లా అటల్ (29), రసూలీ (20) రాణించడంతో ఆఫ్ఘాన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీ స్కోరు సాధించింది. కివీస్ బౌలర్లలో ఫెర్గూసన్ రెండు వికెట్లు పడగొట్టాడు.

# అండర్-19 ప్రపంచకప్ 'టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్'.. చోటు దక్కించుకున్న భారత యువ త్రయం

**ఐసీసీ అండర్-19 టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌లో ముగ్గురు భారత ఆటగాళ్లకు చోటు**

**ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన వైభవ్ సూర్యవంశీ**

**జట్టుకు కెప్టెన్‌గా రన్నరప్ ఇంగ్లండ్ ఆటగాడు థామస్ రేవ్ ఎంపిక**

**భారత్, ఇంగ్లండ్ నుంచి ముగ్గురేసి ఆటగాళ్లు.. ఆఫ్ఘన్ నుంచి ఇద్దరు**



**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ), 2026 అండర్-19 పురుషుల ప్రపంచకప్ 'టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్'ను ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక జట్టులో ముగ్గురు భారత యువ ఆటగాళ్లు చోటు దక్కించుకున్నారు. టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన వైభవ్ సూర్యవంశీ 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా ఎంపికయ్యాడు. ఇంగ్లండ్‌తో జరిగిన ఫైనల్‌లో కేవలం 80 బంతుల్లో 175 పరుగుల విధ్వంసకర ఇన్నింగ్స్‌తో అతను అందరి దృష్టిని ఆకర్షించాడు. భారత్ నుంచి వైభవ్‌తో పాటు ఆల్‌రౌండర్ కనిష్క్ చౌహాన్, స్పిన్నర్ హెనిల్ పటేల్ కూడా ఈ 12 మంది సభ్యుల జాబితాలో స్థానం సంపాదించారు. కనిష్క్ బ్యాట్, బంతితో కీలక సమయాల్లో రాణించగా, హెనిల్ పటేల్ టోర్నీలో 11 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా యూఎస్‌ఏతో జరిగిన మ్యాచ్‌లో 16 పరుగులకే 5 వికెట్లు తీసి అద్భుత ప్రదర్శన చేశాడు.
రన్నరప్‌గా నిలిచిన ఇంగ్లండ్ నుంచి కూడా ముగ్గురు ఆటగాళ్లకు ఈ జట్టులో చోటు లభించింది. టోర్నీలో 66 సగటుతో 330 పరుగులు చేసిన థామస్ రేవ్‌ను ఈ జట్టుకు కెప్టెన్, వికెట్ కీపర్‌గా ఎంపిక చేశారు. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై అతను సాధించిన అజేయ శతకం ఇంగ్లండ్ విజయంలో కీలక పాత్ర పోషించింది. టోర్నీలో 444 పరుగులతో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా నిలిచిన బెన్ మాయెస్, 16 వికెట్లతో అగ్రస్థానంలో నిలిచిన బౌలర్ మ్యానీ లమ్స్‌డెన్ కూడా ఈ జట్టులో ఉన్నారు. సెమీఫైనల్ చేరి సంచలనం సృష్టించిన ఆఫ్ఘనిస్థాన్ నుంచి ఇద్దరు ఆటగాళ్లు ఎంపికయ్యారు. టోర్నీలో రెండు సెంచరీలు సాధించిన ఫైసల్ ఖాన్ షినోజాదా, 14 వికెట్లు పడగొట్టిన నూరిస్తానీ ఒమర్జాయ్ తమ ప్రదర్శనలతో సెలక్టర్లను మెప్పించారు. ఆస్ట్రేలియా కెప్టెన్ ఆలివర్ పీక్ (రెండు సెంచరీలు), పాకిస్థాన్ బౌలర్ అలీ రజా (13 వికెట్లు), వెస్టిండీస్ స్పిన్నర్ విటెల్ లావ్స్ (10 వికెట్లు), శ్రీలంకకు చెందిన విరన్ చాముదిత ఈ జాబితాలోని ఇతర ఆటగాళ్లు. ఇయాన్ బిషప్, ఆండీ ఫ్లవర్ వంటి మాజీ దిగ్గజాలతో కూడిన ప్యానెల్ ఈ జట్టును ఎంపిక చేసింది.

**ఐసీసీ అండర్-19 టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్ ఇదే..**

వైభవ్ సూర్యవంశీ (భారత్), విరన్ చాముదిత (శ్రీలంక), ఫైసల్ ఖాన్ షినోజాదా (ఆఫ్ఘనిస్థాన్), థామస్ రేవ్ (కెప్టెన్, వికెట్ కీపర్, ఇంగ్లండ్), ఆలివర్ పీక్ (ఆస్ట్రేలియా), బెన్ మాయెస్ (ఇంగ్లండ్), కనిష్క్ చౌహాన్ (భారత్), నూరిస్తానీ ఒమర్జాయ్ (ఆఫ్ఘనిస్థాన్), విటెల్ లావ్స్ (వెస్టిండీస్), అలీ రజా (పాకిస్థాన్), మ్యానీ లమ్స్‌డెన్ (ఇంగ్లండ్), హెనిల్ పటేల్ (భారత్).

# అభిమానులకు గుడ్ న్యూస్.. టీ20 వరల్డ్ కప్ లో భారత్ తో ఆడేందుకు పాక్ ఒప్పుకున్నట్టే!



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌పై నెలకొన్న ఉత్కంఠకు దాదాపు తెరపడింది. టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌ను ఫిబ్రవరి 15న నిర్వహించడం దాదాపు ఖాయమైంది. దీనికి సంబంధించిన తుది ఏర్పాట్లపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. కొలంబో వేదికగా ఈ మ్యాచ్ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) వర్గాలు తెలిపాయి. "ప్రస్తుతం సమావేశాలు జరుగుతున్నాయి. భారత్-పాకిస్థాన్ మ్యాచ్ ఫిబ్రవరి 15న జరిగేందుకు 99 శాతం అవకాశం ఉంది" అని పీసీబీ వర్గాలు ఐఏఎన్ఎస్‌కు వెల్లడించాయి. అయితే, అంతకుముందు బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా భారత్‌తో మ్యాచ్ ఆడబోమని పాకిస్థాన్ ప్రభుత్వం షరతు విధించడంతో, ఫిబ్రవరి 15న కొలంబోలో జరగాల్సిన మ్యాచ్‌లో తాము పాల్గొనబోమని పీసీబీ ప్రకటించింది. ఈ నిర్ణయంపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తీవ్రంగా స్పందించింది. ఇలా ఎంపిక చేసిన మ్యాచ్‌లలోనే ఆడతామనే వైఖరి ప్రపంచ స్థాయి టోర్నమెంట్ స్ఫూర్తికి విరుద్ధమని హెచ్చరించింది. ఈ నిర్ణయం పాకిస్థాన్ క్రికెట్‌పై దీర్ఘకాలిక ప్రభావం చూపుతుందని, సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించింది. ఇదిలా ఉండగా, ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్ తన తొలి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌పై మూడు వికెట్ల తేడాతో అతికష్టం మీద గెలిచింది. మరోవైపు, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (84లి) అద్భుత ఇన్నింగ్స్‌కు తోడు, మహమ్మద్ సిరాజ్ (3/29) రాణించడంతో భారత్ తమ తొలి మ్యాచ్‌లో యూఎస్‌ఏపై 29 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్‌లో గ్రూప్ ఏ లో ఉన్నాయి. ఈ గ్రూప్‌లో నమీబియా, నెదర్లాండ్స్, యూఎస్ఏ ఇతర జట్లు. భారత్‌తో కలిసి శ్రీలంక ఈ టోర్నీకి సహ-ఆతిథ్యం ఇస్తుండగా, పాకిస్థాన్ తన మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే ఆడనుంది.

# అక్కడా మీనాక్షి పాదం మోపుతోందా?



**మానస వారణాసి కొత్త చిత్రాలకు విశేష స్పందన లభిస్తోంది**



హర్యానా బ్యూటీ మీనాక్షి చౌదరి ప్రతిభకు తగ్గ అవకాశాలు అందుకోవడంలో వెనుకబడుతోంది. చిన్న సినిమాతో నటిగా ప్రయాణం మొదలు పెట్టిన అమ్మడు అనతి కాలంలో స్టార్ హీరోలకు ప్రమోట్ అయినా? ఇంకా ఆస్టార్ లీగ్ లో మాత్రం చేరలేదు. సెకెండ్ లీడ్స్ లోనే కంటున్యూ అవుతోంది. వెనుక వంద కోట్ల క్లబ్ లో చేరిన చిత్రం ఉన్నా? ఛాన్సులు అందుకోవడంలో వెనుకబడిందంటే? అదృష్టం కలిసి రాకనే అనాలి. ఇటీవలే విడుదలైన -అనగనగా ఒక రాజు-తోనూ మంచి విజయాన్ని అందుకుంది. సంక్రాంతికి రిలీజ్ అయిన సినిమా విమర్శకుల ప్రశంస లందుకుంది. మీనాక్షి పాత్రకు మంచి పేరొచ్చింది. కానీ అమ్మడి తాజా లైనప్ చూస్తే మాత్రం ఖాళీగానే ఉంది. ప్రస్తుతం చేతిలో ఉంది -వృషకర్మ- ఒక్కటే. ఇందులో యువ సామ్రాట్ నాగచైతన్యకు జోడీగా నటిస్తోంది. ఈ చిత్రం మినహా కొత్త ప్రాజెక్టే ఏది చేతిలో లేదు. ఈ సినిమా విజయం సాధించినా? వెంటనే మరో సినిమాకు సైన్ చేసే గ్యారెంటీ కూడా కనిపిం చడం లేదు. ఇవన్నీ అమ్మడు ముందుగానే గెస్ చేసిందో ఏమోగానీ తాజాగా మీనాక్షి చౌదరి ఫోకస్ శాండిల్ వుడ్ పై మళ్లించినట్లు కనిపిస్తోంది. కన్నడ స్టార్ రక్షిత్ హీరోగా నటించనున్న సినిమాలో హీరోయిన్ ఛాన్స్ అందుకుందని వార్తలొస్తున్నాయి. కిరణ్. రాజ్. కె ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. గతంలో ఇద్దరి కాంబినేషన్ లో రిలీజ్ అయిన -777చార్లీ- భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. కన్నడలో మరో 100 కోట్లు రాబట్టిన చిత్రాల జాబితాలో చార్లీ నిలిచింది. ఈ నేపథ్యంలోనే రక్షిత్ తో మరోప్రాజెక్ట్ ప్లాన్ చేస్తున్నాడు. ఇందులో హీరోయిన్ గా తొలుత కన్నడ నటినే తీసుకో వాలనుకున్నారు. కానీ మీనాక్షి చౌదరి ఆ పాత్రకు పర్ఫెక్ట్ గా సూటవ్వడంతో ఆమెని ఎంపిక చేస్తున్నట్లు తెలుస్తోంది. మీనాక్షికి సరైన సమయంలో వస్తోన్న అవకాశం ఇది. ఇప్పటికే తెలుగు సహా తమిళ్ లో కూడా సినిమాలు చేసింది. కానీ కోలీవుడ్ లో కూడా బిజీ అవ్వలేదు. బాలీవుడ్ లో అదృష్టాన్ని ఆరంభంలోనే నిరూపించుకునే ప్రయత్నం చేసింది. -అప్ స్టేర్స్- అనే చిత్రంతోనే చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. అటుపై బాలీవుడ్ లో అవకాశాలు అందుకోవడంలో విఫలమైంది. దీంతో టాలీవుడ్ పై దృష్టి పెట్టింది. ఇప్పుడిక్కాడా ప్రతికూల పరిస్థితులు ఏర్పడ టంతో? కన్నడ మార్కెట్ లోకి ఎంటర్ అవుతుంది. మరి అక్కడైనా కలిసొస్తుందా? లేదో చూడాలి. ప్రస్తుతం అన్ని చోట్ల హీరోయిన్ల మధ్య తీవ్రమైన పోటీ ఉంది. ఎక్కడ అవకాశాలు వస్తే అక్కడికి జంప్ అవుతున్నారు. మడి కట్టుకుని కూర్చోకుండా పని చేస్తున్నారు. కానీ మీనాక్షి చౌదరి మాత్రం గ్లామర్ ఎలివేషన్లకు దూరంగా ఉంటుంది. అదే అమ్మడికి టాలీవుడ్ లో ప్రతికూలంగా మారింది.



**ఎత్నిక్ స్ప్లెండర్‌లో టైమ్‌లెస్ గాంభీర్యం**

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965